


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 113 | గురువారం 18 - 12 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 113 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 18 THURSDAY DECEMBER 2025 PAGES : 8 Rs :2-00


## క్రీడా ఆణిముత్యాలను గౌరవించడంలో ఏపీ ఎప్పుడూ ముందుంటుంది: నారా భువనేశ్వరి



అమరావతి: మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుతమైన ప్రదర్శనతో రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చిన క్రికెటర్ శ్రీచరణికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలవడంపై సీఎం చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. ఇవాళ మంత్రి నారా లోకేశ్ తెలుగు క్రికెటర్ శ్రీచరణికి రూ. 2.5 కోట్ల చెక్ అందించారు. దీనిపై నారా భువనేశ్వరి స్పందించారు. క్రీడల్లో రాణిస్తున్న ప్రతిభావంతులను గుర్తించి, వారికి సరైన ప్రోత్సాహం అందించాలన్న ప్రభుత్వ నిబద్ధతను ఆమె ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమె, "రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచే క్రీడాకారులను గౌరవించడంలో ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడూ ముందుంటుంది. శ్రీచరణికి ప్రభుత్వం అందిస్తున్న ఈ గుర్తింపు, మద్దతు హర్షణీయం. ఇలాంటి ప్రోత్సాహకాలు భవిష్యత్ తరాలకు గొప్ప స్ఫూర్తినిస్తాయి" అని పేర్కొన్నారు. కష్టపడి రాణించే క్రీడాకారులకు ప్రభుత్వం అండగా నిలవడం వారిలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుందని అభిప్రాయపడ్డారు. శ్రీచరణి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, గొప్ప విజయాలు సాధించాలని నారా భువనేశ్వరి ఆకాంక్షించారు.

## 16 మంది మావోల అరెస్ట్... మావోయిస్టు పార్టీ కీలక లేఖ



అమరావతి: ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్‌లో 16 మంది మావోయిస్టుల ను అరెస్ట్ చేయడంపై మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా స్పందించింది. ఈ అరెస్టులను ఖండిస్తూ కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో ఓ లేఖను విడుదల చేసింది. కకర్ బుడ్డి, బాబ్జీ పేట్ గ్రామాల సమీపంలో నిరాయుధంగా ఉన్న తమ వారిని అరెస్ట్ చేశారని లేఖలో ఆరోపించింది. ఈ చర్య తెలంగాణలో కొనసాగుతున్న ప్రజాస్వామ్య వాతావరణానికి ఎదురుదెబ్బ అని పేర్కొంది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. ఫాసిస్టు బీజేపీ రూపొందించిన 'కగార్' యుద్ధానికి మద్దతు ఇవ్వొద్దని ఈ లేఖ ద్వారా మావోయిస్టు పార్టీ విజ్ఞప్తి చేసింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'మావోయిస్టు ముక్త్', 'ప్రతిపక్ష ముక్త్' లక్ష్యాలతో ఈ యుద్ధాన్ని అమలు చేస్తోందని విమర్శించింది. 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్, ఏక్ చునావ్, ఏక్ పార్టీ' వంటి నినాదాలతో దేశంలోని ఇతర పార్టీలను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించింది. ఎన్నికల కమిషన్, కోర్టులు, సీబీఐ, ఎన్ఐఏ వంటి రాజ్యాంగ సంస్థలను కేంద్రం తన ఆధీనంలో పెట్టుకుని పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని, దీనికి బీహార్ ఎన్నికలే తాజా ఉదాహరణ అని లేఖలో పేర్కొంది. బీజేపీ విధానాలు కేవలం కార్పొరేట్లకు మాత్రమే మేలు చేస్తున్నాయని విమర్శించింది. తెలంగాణలో ప్రశాంత వాతావరణం కొనసాగేలా చూసేందుకు ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు ఆందోళనలు చేపట్టాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

## స్వచ్ఛ రథం సత్ఫలితాలనిస్తోంది: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



అమరావతి: కూటమి ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు జిల్లా కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఈ దిశగా అధికారులు మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖల మంత్రిగా ఆయన పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టిన 'పల్లె పండుగ 1.0' పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంపై కలెక్టర్లకు అభినందనలు. ఈ కార్యక్రమం కింద గ్రామాల్లో 4,000 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, రైతులకు అండగా 22,500 మినీ గోకులాలు, 15,000 నీటి తొట్టెలు, 1.2 లక్షల ఫామ్ పాండ్స్‌ను విజయవంతంగా నిర్మించాం" అని తెలిపారు . ఉపాధి హామీ పథకం (నరేగా) ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో 41.12 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించి, రూ. 4,330 కోట్ల వేతనాలు చెల్లించామని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో చేయూతనిచ్చిందని వివరించారు. మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన 'అడవి తల్లి బాట' కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అటవీ అనుమతుల విషయంలో పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాల కలెక్టర్లు అద్భుతమైన పనితీరు కనబరిచారని అభినందించారు. ముఖ్యంగా, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ 100 శాతం అనుమతులు సాధించడంపై ప్రశంసలు కురిపించారు. పంచాయతీరాజ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చే 'రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్' లో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. గ్రామ పంచాయ ీతీల ఆదాయ వనరులను పెంచేందుకు పన్నుల వసూళ్లను డిజిటలైజ్ చేయడంపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జూన్‌లో ఒక యూనిట్‌తో ప్రారంభమైన 'స్వచ్ఛ రథం' కార్యక్రమం నేడు 25 యూనిట్లకు చేరి సత్ఫలితాలనిస్తోందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్లకు సూచించారు.

## తూర్పు సత్రం అభివృద్ధికి కృషి చేస్తా



రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 17 బాపట్ల పట్టణంలోని పేరం గరుడాచలం నాయుడు తూర్పు సత్రాన్ని పరిశీలించి చేపట్టబోయే అభివృద్ధి కార్యమాలపై అధికారులతో బుధవారం బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాపట్ల పట్టణ దాత, వందల ఎకరాలను పేదల కోసం దానం చేసిన మహనీయుడు పేరం గరుడాచలం నాయుడు జ్ఞాపకార్థం తూర్పు సత్రం స్థలాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు . బుధవారం తూర్పు సత్రం స్థలాన్ని పరిశీలించిన సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న కమిటీతో పాటు, తూర్పు సత్రం నిర్వహణ కోసం మరొక 9 మందితో కూడిన ప్రత్యేక పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. స్థలంలో క్రమబద్ధమైన షాపుల నిర్మాణం చేపడతామన్నారు. ప్రజల కోసం అత్యాధునికమైన సింథటిక్ వాకింగ్ ట్రాక్, అందమైన పార్కు ఏర్పాటు చేస్తాం. త్వరలోనే చీలు రోడ్డు సెంటర్ నందు పేరం గరుడాచలంనాయుడు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అంతే కాకుండా గత నాయకులు మహనీయుల విగ్రహాలు పెట్టకుండా వారి తండ్రుల విగ్రహాలు పెట్టాలి అనటం సిగ్గు చేటు అన్నారు. ఈ ప్రాంతం మొత్తాన్ని పేరం గరుడాచలం నాయుడు తూర్పు సత్రం పేరుతో పట్టణంలోనే ఒక ఆకర్షణీయమైన కేంద్రంగా తీర్చిదిద్దుతాం అన్నారు. బాపట్ల పట్టణ అభివృద్ధికి భూములు దానం చేసిన గొప్ప వ్యక్తుల ఆశయాలను గౌరవిస్తూ, ఆయా ఆస్తులను పరిరక్షించి ప్రజలకు ఉపయోగపడేలా చేయడం మా బాధ్యత అని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. 70 లక్షల వ్యయంతో కర్మకాండలు చేయడానికి పురాణ కాలక్షేప మండపం నిర్మిస్తున్నామని త్వరలోనే పూర్తి చేసి ప్రారంభిస్తామని తెలియజేశారు. ఆక్రమణలకు తావు లేకుండా, పారదర్శకమైన కమిటీల ద్వారా అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, తూర్పు సత్రం చైర్మెన్ తులసీ కుమారి, జనసేన నాయకులు విన్నకోట సురేష్, తూర్పు సత్రం మెంబెర్స్, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్ఆర్ పుట్టిన గడ్డ గుడివాడ రావడం నాకెంతో భావోద్వేగంగా ఉంది:హీరో నాగార్జున

- ఘనంగా ఏఎన్ఆర్ కళాశాల వజ్రోత్సవ వేడుకలు
- రెండో రోజు ముఖ్య అతిథులుగా పాల్గొన్న హీరో నాగార్జున, హైకోర్టు జస్టిస్ దేవానంద్...ఎమ్మెల్యేలు రాము,కుమార్ రాజా
- ఏఎన్ఆర్ కళాశాల విద్యార్థుల స్కాలర్షిప్ కోసం...రూ.2 కోట్ల సొంత నిధులు ప్రకటించిన నాగార్జున
- రైతు బిడ్డ అయిన నాగేశ్వరరావుకు చదువంటే ఎంతో ఇష్టం...ఏఎన్ఆర్ కళాశాల అభివృద్ధికి...ఎమ్మెల్యే రాము తోడ్పడాలి:హీరో నాగార్జున

గుడివాడ డిసెంబర్ 17: నాన్న ఏఎన్ఆర్ పుట్టిన గుడివాడ రావడం తనకు ఎంతో భావోద్వేగంగా ఉందని సినీ హీరో అక్కినేని నాగార్జున అన్నారు. ఏఎన్ఆర్ స్థాపించిన సంస్థలు తనకు ఎప్పుడు ప్రత్యేకమేనవేనని పేర్కొన్న నాగార్జున... ఏఎన్ఆర్ కళాశాల విద్యార్థుల స్కాలర్షిప్ నిమిత్తం రూ. 2కోట్ల రూపాయలను ప్రకటించారు. గుడివాడ ఏఎన్ఆర్ కళాశాల వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. రెండో రోజు వేడుకల్లో సినీ హీరో అక్కినేని నాగార్జున, హైకోర్టు జస్టిస్ బట్టు దేవానంద్, గుడివాడ, పామర్రు ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజాలు ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ముందుగా నాగార్జున సభా వేదిక మీదకు చేరుకోగానే అభిమానులు, విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. అనంతరం హీరో నాగార్జునకు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శాలువా, పుష్పగుచ్ఛం అందిస్తూ గౌరవ సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో హీరో అక్కినేని నాగార్జున మాట్లాడుతూ..అక్కినేని నాగేశ్వరరావు, అన్నపూర్ణమ్మ పేర్ల మీద... కళాశాల విద్యార్థుల స్కాలర్షిప్ కోసం... కుటుంబం తరఫున రూ. 2కోట్లను అందిస్తున్నట్లు ప్రకటించారు. ఏఎన్ఆర్ కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంతో పాటు గర్వంగా ఉందనీ నాగార్జున పేర్కొన్నారు. మనుషులు శాశ్వతం కాదనీ వారు చేసే పనులే శాశ్వతమని,తాను చదువుకోలేక పోయినా...వేలాదిమంది చదువు,వారి బంగారు భవిష్యత్తు కోసం నాగేశ్వరరావు కళాశాల స్థాపించారనీ ,రైతు బిడ్డ అయిన నాగేశ్వరరావుకు...చదువు అంటే ఎంతో ఇష్టమన్నారు. సినిమాకు రూ. 5వేలు వచ్చే 1951 సంవత్సరాల్లో....




లక్ష రూపాయలు కళాశాలకు విరాళంగా ఇచ్చారనీ, ఏఎన్ఆర్ కళాశాలలో చదివిన విద్యార్థులు నేడు దేశ,విదేశాల్లో, ఎంతో ఉన్నత స్థానాల్లో నిలవడం సంతోషకరమన్నారు. నా తరపున నా కుటుంబ సభ్యుల తరపున... ప్రతి ఏటా విద్యార్థులకు స్కాలర్షిప్ లను అందిస్తామన్నారు. కళాశాలలో ఏర్పాటు చేయబోయే స్కిల్ డెవలప్మెంట్ అభివృద్ధికి... రేపు వేడుకల్లో పాల్గొనే మంత్రి లోకేష్ సహకరించేలా ఎమ్మెల్యే రాము కృషి చేయాలని నాగార్జున కోరారు. గుడివాడలో నాపై చూపుతున్న ప్రేమాభిమానాలకు.. చేతులెత్తి నమస్కరిస్తున్నట్లు నాగార్జున చెప్పారు. నన్ను కింగ్, మన్మధుడు, మాస్ అని రకరకాల పేర్లతో పిలుస్తారని... నేను అక్కినేని నాగేశ్వరావు గారి అబ్బాయి నాగార్జున అంటేనే ఇష్టమన్నారు. నాగార్జున మాట్లాడుతున్నంతసేపు అభిమానులు..విద్యార్థులు కేరింతలు కొట్టారు. హైకోర్టు జస్టిస్ బట్టు దేవానంద్ మాట్లాడుతూ...మహోన్నత ఆలోచనతో ఏర్పడిన ఏఎన్ఆర్ కలశాల ఎందరికో మంచి భవిష్యత్తు అందించడమే కాక, దేశానికి గొప్ప పౌరులను ఇచ్చిందన్నారు. ఈ కళాశాలలో చదివే నేను... హైకోర్టు జస్టిస్ స్థాయికి ఎదిగాననీ పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... నేడు నాగార్జున రావడంతో గుడివాడలో ఎప్పుడూ లేనంత సందడి నెలకొందన్నారు. నేను కళాశాల చదివే రోజుల్లో నాగార్జునకు ఫ్యాన్స్ క్రేజీ చెప్పలేనంత ఉందన్నారు. ప్రపంచం గర్వించదగ్గ నటుడుగా ఎదిగిన అక్కినేని మన గుడివాడ వాసి కావడం మనందరికీ గర్వకారణం అన్నారు. గుడివాడ ప్రజలందరూ చదువుకోవాలని ఎంతో గొప్ప ఆశయంతో కళాశాల స్థాపించారనీ కొనియాడారు. చదువు అంటే ఎంతో ఇష్టపడే అక్కినేని... అనేక యూనివర్సిటీలకు చెప్పలేనన్నీ గుప్త దానాలు చేశారన్నారు. ఆయన చేసిన సేవలను చూస్తుంటే, చదువు అంటే అక్కినేనికు ఎంత మమకారమో అర్థం అవుతుందన్నారు. కళాశాలకు డబ్బు మాత్రమే కాకుండా ఆయన పేరు కూడా అందించారన్నారు. అంతటి మహనీయుడు కుటుంబ సభ్యులతో కలిసి వేదికను పంచుకోవడం ఆనందదాయకం అన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా గుడివాడ అంటే ఎన్టీఆర్ ఏఎన్నార్ పుట్టిన గడ్డ అని గర్వంగా చెప్పుకుంటామన్నారు. వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు గుడివాడ వచ్చిన నాగార్జునకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు చెప్పారు. నాడు ఏఎన్ఆర్ ఇచ్చిన లక్ష రూపాయలు ఏ విధంగా సద్వినియోగం అయ్యాయో... నేడు విద్యార్థుల భవిష్యత్తు కోసం నాగార్జున ఇచ్చిన రెండు కోట్లను అదేవిధంగా సద్వినియోగం చేస్తామని సభా వేదికగా పేర్కొన్నారు. నాగార్జున వస్తున్నారని తెలిసి నేను 18 కిలోలు తగ్గిన... ఆయన ముందు ఏమాత్రం అనడం లేదని ఎమ్మెల్యే రాము అన్న మాటలకు సభా అంత నవ్వుకున్నారు. ఏఎన్ఆర్ కళాశాల వజ్రోత్సవ పుస్తకాన్ని అక్కినేని నాగార్జున, ఎమ్మెల్యే రాము ఇతర ప్రముఖులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్,



అక్కినేని కుమార్తె సుశీల, ఏఎన్ఆర్ కళాశాల కమిటీ పెద్దలు, వేడుకల నిర్వహణ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే వేగేశన



**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 17**

బాపట్ల మండలం పరిధిలో ఈతేరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, గ్రామ సచివాలయాన్ని బుధవారం బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన ఏర్పాట్లు గురించి స్థానిక అధికారులతో సమీక్షించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించి చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. అలాగే ఈతేరులో నిరుపయోగంగా ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి త్వరితగతిన కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు బాపట్ల ఎమ్మెల్యే



అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ, దయ, క్షమ గుణాలకు ప్రతిరూపమే ఏసుక్రీస్తు




**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 17**

ప్రేమ, దయ, క్షమ గుణాలకు ప్రతిరూపమే ఏసుక్రీస్తు అని డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్ లో ప్రీ క్రిస్మస్ వేడుకలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా డిఆర్ఓ గంగాధర్ గౌడ్ క్రిస్మస్ కేకును కోసి అందరికీ పంచిపెట్టారు. ఇలాంటి క్రిస్మస్ సంతోషాలు అందరి జీవితాల్లో వెల్లివిరియాలని కోరారు. మనం అందరితో సమాధానం కలిగి ఉండాలని డిఆర్ఓ చెప్పారు. కుల, మత బేషజాలు మాని సోదరభావంతో కలిసి ఉండాలన్నారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించడమే సమానత్వం పాటించడమన్నారు. మంచి మనసుతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఏసుక్రీస్తు మార్గం అనుసరణీయమని కలెక్టరేట్ ఏవో మల్లికార్జున రావు తెలిపారు. అందరికీ ఆయన ప్రేమను పంచి పెట్టారని, అదే మాదిరిగా బేధాభిప్రాయాలు లేకుండా సమానత్వంతో మెలగాలన్నారు. ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని జిల్లా సమాచార సంబంధాల శాఖ సహాయ సంచాలకులు వెంకట్రమణ అన్నారు. ఉద్యోగులంతా సమానత్వం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతుల ఇబ్బందులపై తక్షణమే చర్యలు చేపట్టాలి

**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 17**

బాపట్ల జిల్లా కేంద్రంలోని పొగాకు గోడౌన్ లను మార్క్‌ఫెడ్ అధికారులతో కలిసి బుధవారం ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ నెల్లిమర్ల కర్రోతు బంగార్రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోడౌన్‌లోని మౌలిక వసతులు, పొగాకు నిల్వల పరిస్థితిని సమీక్షించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా మేనేజర్ కరుణ ,అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# స్కానింగ్ సెంటర్లు ఆకస్మిక తనిఖీ




**రాయల్ జర్నలిజం (చీరాల), డిసెంబర్ 17**

పి సి పి ఎన్ డి టి నిబంధనలు ప్రతి ఒక్క స్కానింగ్ సెంటర్ యాజమాన్యం తప్పనిసరిగా పాటించాలని బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయంమ్మ చెప్పారు. బుధవారం చీరాలలోని ప్రేమ హార్ట్, చీరాల స్కాన్ సెంటర్, రాజ్యలక్ష్మి స్కాన్ సెంటర్ లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో పేషంట్ల కొరకు డాక్టర్ ఫీజులు ల్యాబ్ టెక్నీషియన్ రేట్లు స్కానింగ్ రేట్ల వివరములు బోర్డుపై రాసి అందరూ చూసే విధంగా అమర్చాలని చెప్పారు. ప్రతి గర్భిణీకి స్కానింగ్ తీసేముందు ఫామ్ ఎఫ్ ధ్రువపత్రము పూర్తిచేయాలని దాన్ని తప్పనిసరిగా ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని స్కానింగ్ సెంటర్ల యాజమాన్యాలకు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ బ్రహ్మం, డిప్యూటీ డెమో బి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ కామాక్షి ఏకాంబరేశ్వర గో కళ్యాణోత్సవం

**(బాపట్ల), డిసెంబర్ 17**

స్థానిక మహర్షి ఆశ్రమ గోశాలలో శ్రీ కామాక్షి ఏకాంబరేశ్వర గో కళ్యాణోత్సవం బుధవారం నిర్వహించారు. గోపూజ సర్వదేవతా క్షేత్రపాలకు హెూమం, లక్ష్మీనారాయణ హరిద్రా కుంకుమార్చనగోమాతలకు లగ్న పత్రిక ఉత్సవం జరిగింది. అనంతరం మహా ప్రసాద వితరణ చేశారు . గురువారం ఉదయం గోమాతలకు కళ్యాణోత్సవం జరుగుతుందని మహర్షి ఆశ్రమ గోశాల నిర్వాహకులు బాబు నాగేంద్ర తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంపత్ పరివార సభ్యులు, శ్రీరామ పారాయణ సేవా సమితి సభ్యులు,తాంద్ర ఫణి ప్రకాష్ శర్మ విజయలక్ష్మి దంపతులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమ పథకాలకు ఏకీకృత కుటుంబ సర్వే




**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 17**

రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 18 నుండి ప్రారంభం కానున్న ఏకీకృత కుటుంబ సర్వే పై రెండవ రోజు శిక్షణా కార్యక్రమం బుధవారం బాపట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిడివో బి.బాబురావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు సక్రమంగా అందాలంటే లబ్దిదారుల ఖచ్చితమైన సమాచార సేకరణ జరగాలనే లక్ష్యంతో ఈ సర్వేను ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. గ్రామ సచివాలయం ఉద్యోగులు అందరూ అంకిత భావంతో పని చేసి ఈ సర్వేను విజయవంతం చేయాలని కోరారు. బాపట్ల మండల జియస్ డబ్ల్యుఎస్ డిప్యూటీ ఎంపిడివో పల్నాటి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడివో జి.రామకృష్ణ , రిసోర్స్ పర్సన్ పెద్దన్న, షరీఫ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు




**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 17:** జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా శక్తి బృందాలు బుధవారం జిల్లాలోని వివిధ కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి. ఈ కార్యక్రమాల సందర్భంగా శక్తి బృందాల సభ్యులు విద్యార్థులకు శక్తి యాప్ వినియోగం, దాని ఉపయోగాలు, పోక్సో చట్టాల ప్రాముఖ్యత, మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశాలపై సవివరంగా అవగాహన కల్పించారు. అలాగే బాల్య వివాహాల వలన తలెత్తే ఆరోగ్య సమస్యలు, సైబర్ నేరాలు, సైబర్ మోసాలు, డ్రగ్స్ వినియోగం వలన కలిగే అనర్థాలు వంటి పలు కీలక అంశాలపై విద్యార్థులకు వివరించారు. ప్రజలు అత్యవసర సమయాలలో వెంటనే డయల్ 112కు, చైల్డ్ లైన్ 1098, గృహ హింస హెల్ప్ లైన్ 181, మహిళ వేధింపులు 1091, సైబర్ నేరాలకు గురైతే సైబర్ టోల్ ఫ్రీ నంబర్ 1930 సమీపంలోని సంబంధిత పోలీస్ స్టేషన్ తక్షణమే సంప్రదించి, పోలీసు శాఖ అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెరిగి, తమ భద్రతపై నమ్మకం పెరుగుతుందని, ఎలాంటి ఆపద ఎదురైనప్పటికీ భయపడకుండా పోలీసు శాఖను ఆశ్రయించాలని శక్తి బృందాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు, శక్తి బృందాల సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పంట కోత అనంతరం సాంకేతికత, ఆహార భద్రత పీజీ కోర్స్ ప్రారంభం



**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 17** పంట కోత అనంతరం సాంకేతికత ఆహార భద్రత నాణ్యతలో పీజీ డిప్లమా కోర్సును ఆశ్చర్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డాక్టర్ ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ లో మొట్టమొదటిసారిగా పోస్ట్ హార్వెస్టర్ టెక్నాలజీ, ఫుడ్ సేఫ్టీ, క్వాలిటీ లలో పీజీ డిప్లమా కోర్సును యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి దేవి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కోర్సు విద్యార్థులకు పలు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కోర్సు యొక్క ప్రాధాన్యతను, ఆహార భద్రత, నాణ్యత యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. నందరం డాక్టర్ ఏవి రమణ మాట్లాడుతూ ఈ కోర్సు ఎంపిక వలన విద్యార్థులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. టెక్నాలజీ డీన్ డాక్టర్ ఎ మణి మాట్లాడుతూ ఈ కోర్సు ప్రారంభించడానికి గల ముఖ్య ఉద్దేశాన్ని తెలిపారు. ఈ కార్యక్రమం అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అసోసియేటెడ్ డాక్టర్ డి డి స్మిత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అసోసియేటెడ్ డీన్ ఎం. ఎస్ బేగ్, ప్రిన్సిపాల్ సైంటిస్ట్, హెడ్ పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ సెంటర్ ఎల్ ఏడుకొండలు, మూడు కళాశాలల వివిధ విభాగాధిపతులు, బోధన సిబ్బంది, విద్యార్థులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఖాకీ చొక్కాలో 'పచ్చని' స్ఫూర్తి.. మట్టిపై మీకెంత మమకారం సార్..




కాజీపేట : ఏసీపీ ప్రశాంత్ రెడ్డి పంట వ్యర్థాలను తగులబెట్టడం వల్ల కలిగే నష్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. వాయు కాలుష్యం, భూసారం తగ్గిపోవడం వంటి అనర్థాలను వివరించి, మంటలను స్వయంగా ఆర్పారు. పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యతను ఆయన రైతులకు వివరించి నెటిజన్లచే ప్రశంసలు అందుకుంటున్నారు. సాధారణంగా పోలీస్ అంటే శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అదుపు వంటి విధుల్లోనే నిమగ్నమై ఉంటారని మనందరం అనుకుంటాం. కానీ.. తన విధి నిర్వహణకు అతీతంగా, ఒక బాధ్యతాయుతమైన పౌరుడిగా వ్యవహరిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి. పొలాల్లో పంట వ్యర్థాలను తగులబెట్టడం వల్ల కలిగే అనర్థాలపై ఆయన రైతులకు స్వయంగా అవగాహన కల్పిస్తున్నారు. విధి నిర్వహణలో భాగంగా.. పోలీసు వాహనంలో వెళ్తున్న ఏసీపీకి ఓ రైతు పంట కోతల తర్వాత మిగిలిన వ్యర్థాలను తగులబెట్టడం కనిపించింది. దీంతో వెంటనే వాహనం ఆపిన ఏసీపీ ప్రశాంత్ రెడ్డి రైతు వద్దకు చేరుకున్నారు. ఇలా తగులబెట్టటం వల్ల వాయు కాలుష్యం పెరగడమే కాకుండా, భూమిలోని సహజ సిద్ధమైన సారవంతమైన గుణాలు నశిస్తాయని ఆయన రైతుకు వివరించారు. రైతుతో కలిసి స్వయంగా మంటల్ని ఆర్పివేశారు. పొలాల్లో మంటలు పెట్టడం వల్ల భూమికి మేలు చేసే పురుగులు చనిపోతాయని దీనివల్ల భవిష్యత్తులో దిగుబడి తగ్గడమే కాకుండా నేల నిస్సారంగా మారుతుందని ఆయన అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు స్థిరమైన వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యతను రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఇంకెప్పుడూ పంటను తగలబెట్టబోనని రైతు నుంచి ఒట్టు వేయించుకున్నారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వ్యవసాయ పద్ధతులపై రైతులకు కౌన్సెలింగ్ ఇవ్వడం ఒక పోలీస్ అధికారి ప్రాథమిక విధి కాకపోవచ్చు. కానీ, సమాజం పట్ల ఉన్న నిబద్ధతతో ఆయన ఈ బాధ్యతను భుజానికెత్తుకున్నారు. రైతు దేశానికి వెన్నెముక.. వారు పండించే పంట ఈ దేశానికి ఆహారం, రాబోయే తరాల ఆరోగ్యం అనే విషయాన్ని ఆయన గుర్తు చేస్తున్నారు. ఒక అధికారిగా కాకుండా, ఒక బాధ్యతాయుతమైన పౌరుడిగా ఆయన రైతులతో మమేకమవుతున్న తీరు రైతుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతోంది. తరతరాలుగా సాగు చేస్తున్న రైతులు కొన్నిసార్లు ఆధునిక పద్ధతులు, పర్యావరణ పరిరక్షణ విషయాలను విస్మరిస్తుంటారు. అలాంటి వారికి ఏసీపీ ప్రశాంత్ రెడ్డి అందిస్తున్న ఈ సూచనలు రేపటి తరానికి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడంలో ఎంతగానో తోడ్పడతాయని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. కేవలం నేరాలను అదుపు చేయడమే కాదు, సమాజానికి మేలు చేసే ఏ పనినైనా చేయవచ్చని ఆయన నిరూపిస్తున్నారని అంటున్నారు. నిజంగా ఇలాంటి అధికారులు సమాజానికి దిక్సూచిగా ఉంటారని.. ఆయన చేస్తున్న ప్రయత్నం భవిష్యత్తులో ఎందరికో స్ఫూర్తిదాయకమని.. ఏసీపీ ప్రశాంత్ రెడ్డికి హ్యాట్సాఫ్ చెప్పాల్సిందేనని నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్..




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ గురుకులాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల నోటిఫికేషన్ విడుదలైంది. 5వ తరగతితో పాటు 6-9 తరగతుల్లో ఖాళీ సీట్లకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఉచిత వసతితో కూడిన నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యను అందించే ఈ గురుకులాల్లో చేరేందుకు అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వ గురుకుల విద్యాలయాల సంస్థ వచ్చే విద్యా సంవత్సరం (2026 -27) ప్రవేశాల కోసం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో నాణ్యమైన విద్యను కోరుకునే విద్యార్థులకు ఇది ఒక గొప్ప అవకాశం. ప్రభుత్వ గురుకులాల్లో 5వ తరగతిలో కొత్తగా చేరే విద్యార్థులతో పాటు.. 6 నుంచి 9వ తరగతి వరకు వివిధ పాఠశాలల్లో ఉన్న ఖాళీ సీట్ల భర్తీకి ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 23 బాలబాలికల పాఠశాలల్లో విద్యార్థులు ప్రవేశం పొందవచ్చు. ఇక్కడ ఉచిత వసతితో కూడిన నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రభుత్వం అందిస్తోంది. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. ప్రస్తుతం చదువుతున్న తరగతి బోనాఫైడ్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, తాజా ఆదాయ ధ్రువీకరణ పత్రం అవసరం. దరఖాస్తు రుసుముగా రూ. 100 చెల్లించాలి. దరఖాస్తు సమయంలో ఫోన్ నెంబర్ కీలకం. ఒక మొబైల్ నంబర్‌పై ఒకే దరఖాస్తుకు అవకాశం ఉంటుంది. ఒకే ఇంట్లో ఇద్దరు పిల్లలు ఉంటే రెండు వేర్వేరు నంబర్లను ఉపయోగించాల్సి ఉంటుంది. మీ-సేవ కేంద్రాల్లో లేదా అధికారిక వెబ్‌సైట్ ద్వారా స్వయంగా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ప్రారంభం డిసెంబర్ 11 , 2025 కాగా.. దరఖాస్తుకు చివరి తేదీ జనవరి 21, 2026 ప్రవేశ పరీక్ష తేదీ ఫిబ్రవరి 22, 2026. దరఖాస్తు చేసే సమయంలో విద్యార్థి ఫొటో, ఇతర వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలి. ఒకరి బదులు మరొకరి వివరాలు ఇస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు. దరఖాస్తులో విద్యార్థులు తాము చేరాలనుకుంటున్న పాఠశాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రవేశ పరీక్షలో సాధించిన మార్కులు, రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా సీట్ల కేటాయింపు జరుగుతుందని అధికారులు తెలిపారు. అర్హులైన విద్యార్థులు త్వరగా అప్లయ్ చేసుకోవాలని గురుకుల విద్యాలయాల అధికారులు సూచించారు.

# హైదరాబాద్‌లో బీచ్.. సముద్రం లేకపోయినా అలల సవ్వడి.. ఇక గోవా వెళ్లక్కర్లేదు!




హైదరాబాద్: హైదరాబాద్‌లో సముద్ర తీరం లేకపోయినా.. 'ఆపరేషన్ దుర్యోధన' సినిమా డైలాగ్‌ను నిజం చేస్తూ కోత్వాల్‌గూడలో భారీ ఆర్టిఫిషియల్ బీచ్ రానుంది. 35 ఎకరాల్లో రూ. 350 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టులో వినోదం, అడ్వెంచర్ స్పోర్ట్స్, లగ్జరీ రిసార్ట్స్ ఉంటాయి. 2025 డిసెంబర్‌లో పనులు ప్రారంభించి, హైదరాబాద్‌ను గ్లోబల్ టూరిస్ట్ డెస్టినేషన్‌గా మార్చడమే లక్ష్యంగా పనులు ప్రారంభించేందుకు సర్కార్ సిద్ధమైంది. 'హైదరాబాద్‌కు బీచ్ తీసుకొస్తా...' అనే సినిమా డైలాగ్ గుర్తుందా..? ఆపరేషన్ దుర్యోధన మూవీలో హీరో శ్రీకాంత్ చెప్పిన ఈ డైలాగ్ విని అప్పట్లో అందరూ తెగ నవ్వుకున్నారు. సముద్రంలేని హైదరాబాద్‌కు బీచ్ ఎలా తీసుకొస్తావురా పిచ్చోడా అని మూవీలో తోటి నటీ నటులతో పాటు సినిమా చూసిన ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇప్పుడా డైలాగ్ నిజం నిజం కాబోతోంది. సముద్ర తీరం లేని భాగ్యనగరంలో పర్యాటక రంగాన్ని సరికొత్త పుంతలు తొక్కిస్తూ ఒక భారీ ఆర్టిఫిషియల్ బీచ్ ఏర్పాటుకు అడుగులు పడ్డాయి. కేవలం వినోదమే కాకుండా అడ్వెంచర్ స్పోర్ట్స్, లగ్జరీ రిసార్ట్స్ కలయికతో ఒక మెగా పర్యాటక హబ్‌గా దీనిని తీర్చిదిద్దుతున్నారు. హైదరాబాద్ శివార్లలోని ఔటర్ రింగ్ రోడ్‌కు అతి సమీపంలో ఉన్న కోత్వాల్‌గూడ వద్ద సుమారు 35 ఎకరాల విస్తీర్ణంలో ఈ భారీ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. తెలంగాణ ప్రభుత్వ టూరిజం డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో పబ్లిక్%-%ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ మోడల్‌లో దీనిని నిర్మిస్తున్నారు. దీని కోసం స్పెయిన్‌కు చెందిన ప్రముఖ 'ఫ్లూయ డ్రా' కంపెనీ, ఫార్చ్యూన్ హాస్పిటాలిటీ, తెలంగాణ ప్రభుత్వం మధ్య కీలక ఒప్పందం కుదిరింది. దాదాపు రూ. 350 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఇప్పటికే సిద్ధమైంది. 2025 డిసెంబర్‌లో పనులు ప్రారంభించి హైదరాబాద్‌ను గ్లోబల్ టూరిస్ట్ డెస్టినేషన్‌గా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ ప్రాజెక్టులో అత్యంత ఆకర్షణీయమైన అంశం ఏమిటంటే.. 10 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబోయే ఆర్టిఫిషియల్ బీచ్. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న ప్రత్యేకమైన ఇసుక, వేవ్ పూల్స్, భారీ మాన్-మేడ్ లేక్ ద్వారా సందర్శకులకు అచ్చం సముద్ర తీరంలో ఉన్న అనుభూతిని కలిగిస్తారు. ఈ నీటిని ఎప్పటికప్పుడు శుద్ధి చేయడానికి అంతర్జాతీయ స్థాయి ప్యూరిఫికేషన్ టెక్నాలజీని వాడుతున్నారు. మిగిలిన 20 ఎకరాల్లో అత్యంత విలాసవంతమైన ప్రైవేట్ విల్లాలు, ఫ్లోటింగ్ విల్లాలు, ఫైవ్ స్టార్ హోటళ్లను నిర్మించనున్నారు. ప్రకృతి ఒడిలో విదేశీ పర్యాటక అనుభూతిని అందించేలా ఈ జోన్ ఉండబోతోంది. వినోదంతో పాటు సాహస క్రీడల ప్రియుల కోసం బంజీ జంపింగ్, సేలింగ్, స్కేటింగ్, బీచ్ వాలీబాల్ వంటి ప్రత్యేక జోన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఫ్యామిలీలతో వచ్చే వారి కోసం చిల్డ్రన్ ప్లే ఏరియాలు, సైక్లింగ్ ట్రాక్స్, వాకింగ్ స్పేస్‌లు, ఫుడ్ కోర్టులు అందుబాటులో ఉంటాయి. అంతేకాకుండా అంతర్జాతీయ స్థాయిలో 'వెల్నెస్ స్పా రిసార్ట్' ఈ ప్రాజెక్టుకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఇక్కడ ఆయుర్వేద థెరపీలు, యోగా, మెడిటేషన్ క్లాసులు నిర్వహిస్తారు. దేశంలోనే ఇలాంటి ఒక ఇంటిగ్రేటెడ్ ఆర్టిఫిషియల్ బీచ్ ం టూరిజం టౌన్‌షిప్ రావడం ఇదే తొలిసారి. రాబోయే రోజుల్లో హైదరాబాద్ వాసులకు సముద్ర తీర అనుభూతి కోసం గోవా వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కోత్వాల్‌గూడలోనే ఆ కిక్కు లభించనుంది.

# వారందరికి జీతాలు పెరిగాయి.. రూ.25వేల నుంచి రూ.45వేలకు పెంపు



అమరావతి :టీటీడీ అనుబంధ ఆలయాల్లో పనిచేసే 62 మంది ఉద్యోగుల జీతాలు పెంచుతూ పాలకమండలి నిర్ణయించింది. అర్చకులు, పోటు వర్కర్లు, పరిచారకులు, ప్రసాదం డిస్ట్రిబ్యూటర్ల వేతనాలు గణనీయంగా పెరిగాయి. ఇంజనీరింగ్ విభాగంలో 60 పోస్టుల భర్తీతో పాటు, శ్రీవారి పోటులో కొత్త సూపర్‌వైజర్ పోస్టులపై కూడా నిర్ణయాలు తీసుకున్నారు. తిరుప్పావై ప్రవచన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా 233 ప్రాంతాల్లో ప్రారంభమయ్యాయి. ఈ మేరకు పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. టీటీడీ పాలకమండలి అనుబంధ ఆలయాల్లో పనిచేసే ఉద్యోగులకు జీతాలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మొత్తం 62 మంది అర్చక, పరిచారక, పోటు వర్కర్లు, ప్రసాదం డిస్ట్రిబ్యూటర్లు టీటీడీ అనుబంధ ఆలయాలలో పని చేస్తున్నారు. వీరందరికి జీతాలు పెంచాలని నిర్ణయిం చారు. అర్చకులకు ప్రస్తుతం రూ.25వేలు జీతం ఉంది.. వారికి రూ.45వేలకు జీతం పెంచుతున్నారు. అలాగే ఆలయాల్లో పనిచేస్తున్న ప్రసాదం డిస్ట్రిబ్యూటర్లకు ప్రస్తుతం రూ.23,640 జీతం ఉంది.. వారి జీతాన్ని రూ.30వేలకు పెంచారు. పోటు వర్కర్ల జీతాల విషయానికి వస్తే.. ప్రస్తుతం వారికి జీతం రూ.24,279 ఉండగా.. ఇప్పుడు రూ.30వేలకు పెంచుతూ పాలకమండలి నిర్ణయం తీసుకుంది. ఆలయాల్లో పనిచేసేత పరిచారకులకు ప్రస్తుతం జీతం రూ.23,140 ఉంది.. వారికి జీతాన్ని 33వేలకు పెంచారు. టీటీడీ పాలకమండలి ఉద్యోగాల భర్తీకి సంబంధించి కూడా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇంజనీరింగ్ విభాగంలో నాలుగు కేటగిరీల్లో 60 పోస్టుల్ని నోటిఫికేషన్ ప్రకారం భర్తీ చేస్తారు. అంతేకాదు శ్రీవారి పోటులో కొత్త 18 పోటు సూపర్‌వైజర్ (పాచక) పోస్టులపై కీలక నిర్ణయం తీసుకున్నారు. నిబంధనల ప్రకారం ఈ పోస్టుల అంశంపై ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయం తీసుకున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలో సన్నిధి యాదవ, మరో సన్నిధి యాదవ పోస్టుల భర్తీకి ఓకే చెప్పారు. తిరుమల, కాలిబాటలో పురాతన ప్రాశస్త్యం ఉన్న నిర్మాణాల పరిరక్షణ కోసం ఓ స్పెషల్ వింగ్ ఏర్పాటు చేసి అధికారుల్ని నియమించాలని కూడా నిర్ణయించారు. తిరుప్పావై ప్రవచనామృతంతో భగవంతుని కృపా కటాక్షాలకు పాత్రులు కావచ్చని శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి చెప్పారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో తిరుప్పావై ప్రవచనాల ప్రారంభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి అనుగ్రహ భాషణం చేశారు. శ్రీవారి వైభవాన్ని పాశురాల ద్వారా వ్యాప్తి చేసిన 12 మంది ఆళ్వార్లలో గోదాదేవి ఒకరిని చెప్పారు. గోదాదేవి అనన్యమైన భక్తిభావనతో భగవంతుని కీర్తిస్తూ పాశురాలు రచించారని తెలిపారు. భగవంతుని ఆరాధనకు భాషతో పనిలేదని, భావన ముఖ్యమని చెప్పారు. వేదాల సారమే తిరుప్పావై అని, ధనుర్మాసంలో 30 రోజుల పాటు భక్తుల హృదయాల్లో జ్ఞానజ్యోతులు వెలిగించేందుకు తిరుప్పావై ప్రవచన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి తెలిపారు. పవిత్రమైన వైకుంఠ ఏకాదశి ఈ మాసంలోనే వస్తుందన్నారు. దేశవ్యాప్తంగా 233 ప్రదేశాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. సూర్యుడు ధను రాశిలో ప్రవేశించడాన్నే ధనుర్మాసం అంటారన్నారు. ఈ మాసంలో బ్రహ్మ ముహూర్తంలో భగవంతుని ఆరాధిస్తే మంచి ఫలితం వస్తుందన్నారు ప్రవచనకర్త చక్రవర్తి రంగనాథన్. గోదాదేవి అమ్మవారు పూమాలలతోపాటు పాశురాల మాలను శ్రీ రంగనాథస్వామికి సమర్పించారని వివరించారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని డిసెంబరు 16 నుంచి 2026 జనవరి 14వ తేదీ వరకు అన్నమాచార్య కళామందిరంలో ఉదయం 7 నుండి 8 గంటల వరకు శ్రీ చక్రవర్తి రంగనాథన్ చే తిరుప్పావై పై ప్రవచనం ఉంటుంది.. ద్వారం లక్ష్మి పాశురాలను గానం చేస్తారు.

# రుషికొండ భవనాలను అలా ఉపయోగిస్తారా.. నెలకు అంత ఖర్చవుతుందా!



విశాఖపట్నం: విశాఖపట్నంలోని రుషికొండ భవనాల వినియోగంపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రజల అభిప్రాయాలు, ప్రముఖ హోటల్ సంస్థల ప్రతిపాదనలను పరిశీలిస్తున్న కేబినెట్ సబ్ కమిటీ, ఆదాయం తెచ్చేలా, ప్రజలకు ఉపయోగపడేలా త్వరలో నిర్ణయం తీసుకోనుంది. నిర్వహణ ఖర్చు అధికంగా ఉన్న ఈ భవనాలను పర్యాటక, ఆతిథ్య కేంద్రాలుగా మార్చే అవకాశాలపై దృష్టి సారించారు. మరోసారి సమావేశమై ఈ ప్రతిపాదనపై చర్చించి తుది నిర్ణయం. విశాఖపట్నంలోని రుషికొండ భవనాలను ఎలా ఉపయోగించాలో ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గత ప్రభుత్వంలో నిర్మించిన ఈ భవనాలను ఎలా ఉపయోగించుకోవాలో తేల్చేందుకు ప్రభుత్వం నియమించిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. రుషికొండ ఈ భవనాల వినియోగంపై ప్రధానంగా చర్చించారు. ప్రజలు, స్టేక్ హోల్డర్స్ అభిప్రాయాలను పరిశీలించారు. ఈ భవనాలను ప్రజలకు ఉపయోగపడేలా, ప్రభుత్వానికి ఆదాయం తెచ్చేలా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని మంత్రులు పయ్యావుల కేశవ్, డోలా బాలవీరాంజనేయస్వామి, కందుల దుర్గేశ్ తెలిపారు. ఈ మేరకు ప్రముఖ హోటల్, హాస్పిటాలిటీ సంస్థలు విశాఖపట్నంలోని రుషికొండ భవనాలను అద్భుతమైన ఆతిథ్య కేంద్రాలుగా, పర్యాటక ప్రాంతంగా, విలాసవంతమైన బీచ్ విల్లాలుగా, చక్కని మ్యూజియంతో అలరారేలా తిరిగి తీర్చిదిద్దేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించాయి. తమకు అవకాశం కల్పిస్తే ఆ ప్రతిపాదనలకు చక్కటి రూపకల్పన చేస్తామని ఆయా సంస్థలు పేర్కొన్నాయి. టాటా ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన ఐహెచ్‌సీఎల్ గ్రూపు, ఎట్మాస్ఫియర్ కోర్ హాస్పిటాలిటీ గ్రూపు, ద లీలా (ప్యాలెస్‌లు, హోటళ్లు, రిసార్టుల (గ్రూపు), హెచ్‌ఈఐ (హోటల్స్ అండ్ రిసార్ట్స్ (గ్రూపు) తమ ప్రతిపాదనలను సమర్పించాయి. తాము ఏం చేయగలమో ఆయా సంస్థలు వివరించాయి. అనంతరం, అంతిమంగా సంస్థల సమర్థతను పరిగణనలోకి తీసుకుని, ప్రజలకు ఉపయోగపడేలా, ప్రభుత్వానికి ఆదాయం తెచ్చేలా ఈ భవనాల వినియోగంపై నిర్ణయం తీసుకుంటామని సబ్ కమిటీ వెల్లడించింది. హైదరాబాద్‌లోని ఫలక్‌నుమా ప్యాలెస్‌ను సహజత్వం కోల్పోకుండా ఏ విధంగా వినియోగిస్తున్నారన్న అంశంపైనా ఈ సందర్భంగా చర్చించారు. ఏపీ ప్రభుత్వం రుషికొండలోని భవనాలను ఎలా వాడుకోవాలనే దానిపై ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకుంది. మొత్తం 1,517 ప్రతిపాదనలు అందాయి.. అయితే, ఈ ప్రతిపాదనల్లో కేవలం 250 మాత్రమే భవనాలను ఎలా అభివృద్ధి చేయాలి, వాటిని ఏయే పనులకు ఉపయోగించుకోవచ్చు అనేదానిపై స్పష్టమైన, ఆచరణీయమైన సూచనలు చేశాయి. మిగిలిన 1,267 మంది కూడా తమ అభిప్రాయాలను ఈమెయిల్స్ ద్వారా తెలియజేశారు. కానీ, వారి ఈమెయిల్స్‌లో భవనాలను ఎలా వినియోగించుకోవాలనే దానిపై నిర్దిష్టమైన, స్పష్టమైన సూచనలు లేవని అధికారులు తెలిపారు. అంటే, చాలామంది తమ ఆలోచనలను పంచుకున్నా, వాటిని భవనాల వినియోగంతో ఎలా అనుసంధానం చేయాలో వివరించలేకపోయారు. ఈ ప్రతిపాదనల పరిశీలన భవిష్యత్తులో రుషికొండ భవనాల వినియోగ దిశను నిర్దేశించనుంది. ఈ రుషికొండ భవనాల నిర్వహణ ఖర్చు చాలా ఎక్కువగా ఉందని కేబినెట్ సబ్ కమిటీ చెబుతోంది. ప్రతి నెలా సుమారు 25 నుంచి 30 లక్షల రూపాయలు ఈ భవనాల నిర్వహణకే ఖర్చువుతోందన్నారు. ఈ భవనాలను ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ఇప్పటికే పలు సంస్థలు తమ అభిప్రాయాలను తెలియజేశాయి. టాటా, అట్మాస్ఫియర్ కోర్, హెచ్‌సీఎల్, హెచ్‌ఈఐ హోటల్స్ వంటి ప్రముఖ సంస్థలు తమ సూచనలు ఇచ్చాయి. అంతేకాకుండా, కొన్ని విదేశీ సంస్థలు కూడా ఈ విషయంలో తమ అభిప్రాయాలను పంచుకున్నాయి. ఈ విషయాలపై త్వరలోనే మరోసారి సమావేశం అవుతామని.. భవనాల వినియోగానికి సంబంధించి రెండు లేదా మూడు ప్రతిపాదనలను కేబినెట్ ముందు ఉంచుతామన్నారు. ఆ తర్వాత, ముఖ్యమంత్రి సూచనల మేరకు తుది నిర్ణయం తీసుకుంటామంటున్నారు.

# ఉపాధి హామీ కూలీలకు పండగే.. 125కు పెంచుతూ కీలక నిర్ణయం




అమరావతి :కేంద్రం ఉపాధి హామీ పథకం కింద పనిదినాలను 100 నుంచి 125కు పెంచింది. దీంతో ఏపీలోని లక్షలాది కుటుంబాలకు, ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో 7.30 లక్షల మందికి మేలు జరగనుంది. గ్రామీణ అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిర్ణయం ఊతమివ్వనుంది. కూటమి ప్రభుత్వం కూడా గ్రామాల్లో రోడ్లు, కాలువల నిర్మాణానికి నిధులు కేటాయించింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.కేంద్రం దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తోంది.. ఏపీలో కూడా ఈ పథకం విజయవంతంగా అమలవుతోంది. కేంద్రం ఉపాధిహామీ పథకం లబ్ధిదారులకు శుభవార్త చెప్పింది. ఇంతకుముందు ఉపాధిహామీ పథకం కింద ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 100 రోజులు మాత్రమే పని కల్పించేవారు. ఇప్పుడు కేంద్రం ఈ పనిదినాల సంఖ్యను 125 రోజులకు పెంచింది.. ఏపీలో కూడా ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ మార్పు వల్ల ఎక్కువ మందికి ఉపాధి లభించనుంది. ప్రకాశం జిల్లాలో ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న కుటుంబాలు 4.08 లక్షలు. ఈ కుటుంబాల్లోని మొత్తం 7.30 లక్షల మందికి పెరిగిన పనిదినాల వల్ల ప్రయోజనం చేకూరుతుంది. ఇది గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆర్థికంగా అండగా నిలుస్తుంది.ఉపాధిహామీ పథకం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు పని కల్పించే అద్భుతమైన ప్రభుత్వ పథకం. దీని ద్వారా ప్రజలు తమ గ్రామంలోనే పని చేసుకుంటూ ఆదాయం పొందవచ్చు. ఇప్పుడు పనిదినాలు పెరగడంతో, ప్రజలు మరింత ఎక్కువ కాలం పని చేసి, ఎక్కువ డబ్బు సంపాదించుకునే అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. ముఖ్యంగా సిమెంట్ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణంపై ఫోకస్ పెట్టింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నియోజకవర్గానికి రూ.15 కోట్ల చొప్పున నిధులను మంజూరు చేసింది.ఉపాధి హామీ పథకం కింద కూలీల వేతన బడ్జెట్‌లో 60:40 నిష్పత్తిలో 40 శాతం నిధులను మెటీరియల్ కాంపొనెంట్‌గా కేటాయించనున్నారు. ఈ నిధులను గ్రామాల్లో అభివృద్ధి పనులకు వాడుకోవచ్చు. ప్రకాశం జిల్లాలో ప్రస్తుతం నీటి సంరక్షణ, భూగర్భ జలాలను పెంచడం, మ్యాజిక్ డ్రెయిన్లు ఏర్పాటు, చిన్నపాటి గోకులాల నిర్మాణం, పశువులకు వసతి కల్పించడం, పండ్ల తోటలను పెంచడం వంటి పనులు నిర్వహిస్తున్నారు. అయితే కేంద్రం ఉపాధి హామీ పని దినాలను పెంచడంతో మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరవుతాయంటున్నారు. ఈ నిర్ణయాలతో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి, ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి ఉపయోగంగా ఉంటుంది.

# రేషన్ కార్డులు ఉన్నవారికి మరో గుడ్‌న్యూస్.. ఒక్కొక్కరికి మూడు కేజీలు ఉచితం, జనవరి 1 నుంచి



అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన సంవత్సరం, సంక్రాంతి పండగ సందర్భంగా రేషన్ కార్డుదారులకు శుభవార్త అందించింది. రేషన్ షాపుల్లో గోధుమ పిండి, జొన్నలు పంపిణీ చేయాలని నిర్ణయించింది. మార్కెట్ ధర కంటే తక్కువకే గోధుమ పిండి లభించనుంది. జనవరి నుంచి రాగులు, గోధుమ పిండి పంపిణీతో పాటు, పీడీఎస్ బియ్యం బస్తాలపై క్యూఆర్ కోడ్ ట్యాగ్ అమలు చేయనున్నారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన సంవత్సరం, సంక్రాంతి పండగ సందర్భంగా రేషన్ కార్డులు ఉన్నవారికి శుభవార్త చెప్పింది. రేషన్ షాపుల ద్వారా గోధుమ పిండితో పాటుగా జొన్నలు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం రేషన్‌కార్డులు ఉన్నవారికి అందిస్తున్న బియ్యంలో మూడు కిలోలు తగ్గించి.. వాటి స్థానంలో జొన్నలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉదాహరణకు, ఒక కుటుంబం 25 కిలోల బియ్యం తీసుకుంటుంటే.. అందులో మూడు నుంచి ఐదు కిలోలు తగ్గించి.. వాటికి బదులుగా జొన్నలు ఇవ్వనున్నారు. ఈ నిర్ణయంపై ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.అలాగే మార్కెట్‌లో కిలో రూ. 64 ఉన్న గోధుమ పిండిని రేషన్ షాపుల్లో కేవలం రూ. 16 కే అందించనున్నారు. ప్రతి కార్డుకు కిలో చొప్పున ప్యాకెట్ల రూపంలో ఈ పిండిని ఇవ్వనున్నారు. కందిపప్పు పంపిణీకి కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. నెల్లూరు జిల్లాలో 7,21,524 రేషన్ కార్డులు ఉన్నాయి. దీనివల్ల సుమారు 7.21 లక్షల కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి. ఈ లెక్కన జిల్లాకు 721 మెట్రిక్ టన్నుల గోధుమ పిండి, 2,163 మెట్రిక్ టన్నుల జొన్నలు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముడవుతున్న గోధుమ పిండిని తక్కువ ధరకే అందించడం ప్రజలకు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుంది. ఈ పథకం ద్వారా సామాన్యులకు పండగ సమయంలో ఆహార భద్రత మరింత మెరుగుపడుతుంది.అంతేకాదు ఏపీ ప్రభుత్వం జనవరి 1 నుంచి రేషన్‌షాపుల్లో బియ్యం పంచదారతో పాటుగా రాగులు, గోధుమ పిండి కూడా పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పలు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా రాగుల్ని పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే.. అయితే జనవరి నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్‌షాపుల్లో పంపిణీ చేస్తారు. ఈ మేరకు ఇటీవల ఏపీ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కేంద్రమంత్రి జోషీని ఢిల్లీలో కలిశారు. అనంతరం మంత్రి మనోహర్ రాగులు, గోధుమ పిండి పంపిణీపై ప్రకటన చేశారు.అంతేకాదు జనవరి నుంచి పీడీఎస్ బియ్యం బస్తాలపై క్యూఆర్ కోడ్ ట్యాగ్ కూడా అమలు చేయనున్నారు. ఈ ట్యాగ్ ద్వారా బియ్య అక్రమ రవాణాకు చెక్ పెట్టొచ్చని మంత్రి నాదెండ్ల తెలిపారు. ఇప్పటికే స్కూళ్లు, హాస్టళ్లలో మధ్యాహ్న భోజనం కోసం సరఫరా చేసే బియ్యం బస్తాలపై ట్యాగ్ ఉంటోంది. అయితే జనవరి నుంచి అయినా కందిపప్పు పంపిణీ చేస్తారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే చాలా నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల్లో కందిపప్పు ప్రజలకు అందుబాటులో లేకుండా పోయింది.. కనీసం జనవరికైనా అందజేయాలని రేషన్‌కార్డులు ఉన్నవారు కోరుతున్నారు.

# రైతులకు గుడ్‌న్యూస్.. రూ. 168 చెల్లిస్తే రూ. 42వేలు.. త్వరపడండి, 15 రోజులే ఛాన్స్




అమరావతి : ప్రకృతి వైపరీత్యాల నుంచి రైతులకు అండగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) అమలులో ఉంది. తక్కువ ప్రీమియంతో అధిక బీమా ప్రయోజనం పొందవచ్చు. వరి, మామిడి వంటి పంటలకు ఈ నెల 31లోపు ప్రీమియం చెల్లించాలి. ఈ మేరకు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. గడువులోపు ప్రీమియం చెల్లించకపోతే బీమా వర్తించదు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో రైతుల కోసం కేంద్రం సహకారంతో వారికి అండగా నిలిచేందుకు, ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) పథకాన్ని అమలు చేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు దెబ్బతిన్నప్పుడు, రైతులు తీవ్రంగా నష్టపోతారు. అలాంటి సమయాల్లో వారికి అండగా నిలవడానికి ఈ బీమా పథకం ఉపయోగపడుతుంది. పీఎంఎఫ్‌బీవై పథకం ద్వారా, రైతులు చాలా తక్కువ మొత్తంలో ప్రీమియం చెల్లించి, పెద్ద మొత్తంలో బీమా ప్రయోజనం పొందవచ్చు. ఉదాహరణకు, కేవలం రూ. 168 చెల్లిస్తే, రూ. 42,000 వరకు బీమా లభిస్తుంది. ఇది రైతులకు చాలా ఉపయుక్తంగా ఉంటుంది. ఈ పథకం వర్షాలు, తుఫాన్లు, వడగళ్ల వాన వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్టాల నుండి రైతులకు రక్షణ కల్పిస్తుంది.రాష్ట్రంలో వరి ప్రధాన పంట. ఈ రబీలో వరి సాగు ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. అయితే, ఇటీవల వచ్చిన తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలు సీజన్ ప్రారంభంలోనే నారుమడులను దెబ్బతీశాయి. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో పంట బీమా అనేది రైతులకు అండగా నిలుస్తుంది. ఈ-క్రాప్ నమోదు ప్రక్రియ పూర్తయిన రైతులు, కౌలు రైతులు పంట బీమా ప్రీమియం చెల్లించి తమ పంటలను బీమా చేయించుకోవచ్చు. ఈ బీమా అనేది పంట దిగుబడి ఆధారంగా ఉంటుంది. పంట కోత ప్రయోగాలు (సీసీఈఎస్) మరియు వాతావరణ ప్రమాణాలైన వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలి వేగం, తేమ వంటి అంశాల ఆధారంగా బీమా మొత్తాన్ని నిర్ణయిస్తారు. అంటే, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోతే, బీమా ద్వారా కొంతమేర ఆర్థిక భరోసా లభిస్తుంది.రబీ సీజన్‌లో రైతులు తమ పంటలకు బీమా చేయించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. పీఎంఎఫ్‌బీవై పథకం కింద వరి, మినుము, సెనగ, వేరుసెనగ, పెసర పంటలకు బీమా వర్తిస్తుంది. అలాగే, ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్ కింద మామిడి పంటకు కూడా బీమా చేసుకోవచ్చు. ఈ బీమా పథకాల ద్వారా రైతులకు ఆర్థిక భరోసా లభిస్తుంది. ఉదాహరణకు, వరి పంటకు ఎకరాకు కేవలం రూ. 168 ప్రీమియం చెల్లిస్తే, పంట నష్టపోయినప్పుడు రూ. 42వేల వరకు బీమా పరిహారం అందుతుంది. అదేవిధంగా, మామిడి పంటకు ఎకరాకు రూ. 2,250 ప్రీమియం చెల్లిస్తే, రూ. 45వేల బీమా లభిస్తుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు రైతులకు సూచించారు. ముఖ్యంగా, వరి, మామిడి పంటలు సాగు చేసే రైతులు ఈ నెల 31వ తేదీలోపు ప్రీమియం చెల్లించాలని తెలిపారు. గడువులోపు ప్రీమియం చెల్లించని పక్షంలో బీమా సౌకర్యం వర్తించదని గుర్తుంచుకోవాలి.ఏపీలో రబీలో సాగు చేస్తున్న వివిధ పంటలకు బీమా చేసుకోవడానికి అవకాశం ఉంది. అయితే ఈ నెల 15తో అన్నదాతలు ప్రీమియం చెల్లించడానికి గడువు ముగిసింది. అయితే వరితో పాటుగా జీడి, మామిడికి ఈ నెలాఖరు వరకు ప్రీమియం చెల్లించొచ్చు. అయితే మిగిలిన పంటలకూ అప్పటివరకు పొడిగించాలని రైతుల కోరుతున్నారు. ఈ పథకంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులు ఆదేశించారు.

# కాణిపాకం వెళ్లే భక్తులకు శుభవార్త.. ఇకపై ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేస్కోవచ్చు



అమరావతి : ఇకపై కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి దర్శనం, వసతి, సేవలు, ప్రసాదం టికెట్లు ఆన్‌లైన్‌లోనే బుక్ చేసుకోవచ్చు. కొత్త వెబ్‌సైట్, వాట్సప్ ద్వారా కూడా సేవలు అందుబాటులోకి వచ్చాయి. వేలాది మంది భక్తులు వచ్చే ఈ ఆలయంలో, ఆర్జిత సేవా టికెట్ల కోసం ఇకపై క్యూలో నిలబడాల్సిన అవసరం లేదు. అలాగే భక్తుల సౌకర్యం కోసం కియోస్క్ యంత్రాలు కూడా ఏర్పాటు చేయనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన ఆలయాల్లో భక్తులకు ఆన్‌లైన్ సేవల్ని అందుబాటులోకి తీసుకొస్తోంది. ఇప్పటికే కొన్ని ఆలయాల్లో ఆన్‌లైన్ సేవలు ప్రారంభించగా.. తాజాగా కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో కూడా అందుబాటులోకి వచ్చాయి. ఇకపై కాణిపాకం ఆలయానికి వెళ్లే భక్తులు దర్శనం, వసతి, సేవ, ఆర్జిత సేవ, ప్రసాదం టికెట్లు ఎక్కడి నుంచైనా బుక్ చేసుకునే అవకాశం కల్పించారు. ఈ మేరకు కొత్తగా వెబ్‌సైట్ కూడా ప్రారంభించారు.. వాట్సప్ ద్వారా కూడా ఈ సేవలు పొందొచ్చు. ఇకపై ఈజీగా ఆన్‌లైన్ ద్వారా సేవలు పొందొచ్చు.కాణిపాకం ఆలయానికి ప్రతి రోజూ వేలాదిమంది భక్తులు వస్తుంటారు. కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి నిత్యం దాదాపు 25వేలమంది వరకు భక్తులు దర్శనానికి వస్తారు. అదే వీకెండ్ అయితే ఈ సంఖ్య 45వేల వరకు ఉంటుంది. తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులు కూడా కాణిపాకం గణపయ్యను దర్శానికి వెళతారు. వీరిలో ఎక్కువశాతం భక్తులు స్వామివారి ఆర్జిత, ఇతర సేవలకు ఆసక్తిగా ఉంటారు.. ఈ సేవా టికెట్లు కావాలంటే గతంలో నేరుగా ఆలయానికి వచ్చి కొనుగోలు చేయాల్సి వచ్చేది. ఇకపై ఆ అవసరం లేకుండా ఆన్‌లైన్ ద్వారా కూడా బుక్ చేసుకునే అవకాశం దక్కింది.కాణిపాకం వచ్చే భక్తులు.. https:// www.srikanipakadevasthanam.com పేరుతో ఉన్న వెబ్‌సైట్‌లో బుక్ చేసుకోవచ్చు. అలాగే ఏపీ దేవాదాయశాఖ అధికారిక వెబ్‌సైట్ అయిన https://www. aptemples.ap.gov.in, వాట్సప్ నంబర్ 95523 00009 ద్వారా కూడా సేవలు పొందవచ్చు. కాణిపాకం వచ్చే భక్తుల సౌకర్యం కోసం కొన్నిచోట్ల ఆన్‌లైన్ సేవా టికెట్ల జారీ కోసం కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. అయితే ప్రస్తుతానికి ఆలయం దగ్గరే కౌంటర్ ఉంది.. అక్కడ సిబ్బంది ఆన్‌లైన్‌లో సేవా టికెట్లు ఇస్తున్నారు. భక్తులకు విస్తృత ప్రచారం కల్పిస్తామని.. అలాగే కాణిపాకం ఆలయంలో భక్తుల కోసం కియోస్క్ యంత్రాలు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కాణిపాకం వచ్చే భక్తులు ఆన్‌లైన్ సేవలను భక్తులు వినియోగించుకోవాలని ఆలయ ఈవో సూచించారు.

# ఏపీఎస్‌ఆర్టీసీ బస్ టికెట్లు వాట్సాప్‌లో బుక్ చేసుకోవచ్చు.. చాలా సింపుల్, ఇలా చేయండి




అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు శుభవార్త చెప్పింది! ఇకపై ఏపీఎస్‌ఆర్టీసీ బస్సు టికెట్లను వాట్సాప్ ద్వారానే సులభంగా బుక్ చేసుకోవచ్చు. 9552300009 నంబర్‌కు HI' అని మెసేజ్ పంపి, ప్రయాణ వివరాలు అందించి, ఆన్‌లైన్‌లో పేమెంట్ చేస్తే చాలు. టికెట్ మీ వాట్సాప్‌కే వస్తుంది. ఈ కొత్త సేవను ప్రయాణికులు ఉపయోగించుకోవాలని ఆర్టీసీ సూచిస్తోంది. ప్రయాణికులు నిమిషాల వ్యవధిలోనే బసు టికెట్లను బుక్ చేసుకోవచ్చు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు తీపికబురు చెప్పింది.. ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల టికెట్లను వాట్సాప్ (మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్) ద్వారా బుక్ చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటి వరకు ఆర్టీసీ యాప్, వెబ్‌సైట్, రిజర్వేషన్ కౌంటర్ల ద్వారా టికెట్లు బుక్ చేసుకుంటున్నారు.. కానీ ఇకపై వాట్సాప్ ద్వారా కూడా బుక్ చేసుకోవచ్చు. ప్రయాణికులు వాట్సాప్ ద్వారా చాలా సులభంగా ఈ టికెట్లను బుక్ చేసుకునే అవకాశం కల్పించారు. ఈ మేరకు ఏపీఎస్‌ఆర్టీసీ ట్వీట్ చేసింది.. ప్రయాణికులు వాట్సాప్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల్లో టికెట్లను వాట్సాప్ ద్వారా ఎలా బుక్ చేసుకోవాలో చెబుతూ వివరాలు కూడా ప్రస్తావించారు.ప్రయాణికులు 9552300009 నంబర్‌ను సేవ్ చేసుకోవాలి.. అనంతరం ఆ నంబర్‌కు వాట్సాప్‌లో HI మెసేజ్ పంపాలి. అప్పుడు కొన్ని ఆప్షన్స్ వస్తాయి.. అందులో %Choose Serviceను ఎంచుకోఎ . APSRTC Services ఆప్షన్‌ను ఎంచుకుని.. Ticket Booking ను ఎంపిక చేసుకుకోవాలి. అక్కడ ప్రయాణానికి సంబంధించిన వివరాలు (ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలో) సమాచారం ఎంటర్ చేయాలి. అనంతరం ఆన్‌లైన్ పేమెంట్ చేస్తే టికెట్ బుక్ అవుతుంది.. అనంతరం వాట్సాప్‌కు టికెట్ మెసేజ్ కూడా వస్తుంది. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు.వాట్సాప్ ద్వారా ఆర్టీసీ బస్ టికెట్లను బుక్ చేసుకోవచ్చని ప్రయాణికులకు అవగాహన కల్పించేందుకు బస్ స్టేషన్లు, రిజర్వేషన్ కౌంటర్లు, ఎంక్వైరీ కౌంటర్లు, బస్ స్టేషన్లతో పాటుగా అవసరమైన చోట స్టిక్కర్లు, బ్యానర్లు ప్రదర్శించనున్నారు. బస్సుల్లో కూడా స్టిక్కర్లు అంటించి వాట్సాప్ నంబర్ 9552300009 (మన మిత్ర) ద్వారా ఆర్టీసీ బస్సు టికెట్లు బుక్ చేసుకోవచ్చని ప్రచారం కల్పించనున్నారు. ఇంగ్లీష్, తెలుగు భాషలలో వాట్సాప్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. సంక్రాంతి సమయం కావడంతో ఎక్కువమంది ప్రయాణికులు వాట్సాప్ ద్వారా బస్ టికెట్లను బుక్ చేసుకునేలా ఆర్టీసీ అవగాహన కల్పిస్తోంది. మొత్తానికి ఆర్టీసీ బస్ టికెట్లు బుక్ చేసుకునే సేవలు కూడా వాట్సాప్‌లో అందుబాటులోకి వచ్చాయి.

# రాడికల్ ఇస్లామిజంతో మొత్తం ప్రపంచానికి పెను ముప్పు



న్యూఢిల్లీ : ఆస్ట్రేలియా సిడ్నీలోని ప్రఖ్యాత బాండీ బీచ్ లో కాల్పులు చోటు చేసుకున్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు అక్కడి పర్యాటకులపై విచ్చలవిడిగా కాల్పులకు తెగబడ్డాడు. ఈ కాల్పుల్లో 16 మంది మరణించారు. కాల్పులకు పాల్పడిన ఇద్దరిలో ఒకరిని పోలీసులు కాల్చిచంపారు. ఘటనతో ఒక్కసారిగా సిడ్నీ ఉలిక్కిపడింది. హనుక్కా పండుగ ప్రారంభాన్ని పురస్కరించుకుని సిడ్నీలోని బాండీ బీచ్‌లో జరిగిన చానుకా బై ది సీ అనే యూదుల కార్యక్రమంలో ఈ ఘటన చోటుచేసుకుంది.ఈ పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. వైట్‌హౌస్‌లో హనుక్కా వేడుకలను ఆయన ప్రారంభించారు. రిపబ్లికన్లు ఈ ఈవెంట్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడారు ట్రంప్. బొండీ బీచ్ కాల్పుల ఉదంతాన్ని ప్రస్తావించారు. ఇస్లామిక్ స్టేట్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు వ్యాఖ్యానించారు. ఇందులో 15 మంది మరణించారని, 25 మంది గాయపడ్డారని, వారికి తన సంతాపం, సానుభూతిని తెలియజేస్తోన్నానని అన్నారు.రాడికల్ ఇస్లామిజం వల్ల ప్రపంచానికి పెను ముప్పు ఉందని, దీనికి వ్యతిరేకంగా దేశాలన్నీ ఏకం కావాలని ట్రంప్ పిలుపునిచ్చారు. యూదుల వ్యతిరేక ఉగ్రదాడి వల్ల ప్రభావితమైన ఆస్ట్రేలియన్లకు సంతాపం తెలియజేద్దామని సూచించారు. మౌనం పాటించారు. మరణించిన వారికి సంతాపం తెలియజేస్తోన్నానని, గాయపడిన వాళ్లు వారికి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని చెప్పారు. యూదులకు ఎప్పటికీ అండగా ఉంటానని ప్రతిజ్ఞ చేశారు ట్రంప్. రాడికల్ ఇస్లామిక్ ఉగ్రవాదం దుష్ట శక్తులకు వ్యతిరేకంగా అన్ని దేశాలు ఏకతాటిపై నిలబడాలని అన్నారు. పేర్కొన్నారు.ఈ దాడికి పాల్పడిన ఇద్దరు షూటర్లు తండ్రీకొడుకులుగా గుర్తించారు. నవీద్ అక్రమ్, అతని కుమారుడు సాజిద్ అక్రమ్‌గా గుర్తించినట్లు న్యూ సౌత్ వేల్స్ పోలీస్ కమిషనర్ మాల్ లాన్యాన్ వెల్లడించారు. పోలీసుల కాల్పుల్లో నవీద్ అక్రమ్ సంఘటన స్థలంలోనే మరణించగా.. సాజిద్ అక్రమ్ గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ దాడిని ఉగ్రవాద చర్యగా ప్రకటించారు. యూదులను లక్ష్యంగా చేసుకుని ఈ దాడికి పాల్పడినట్లు పోలీస్ కమిషనర్ చెప్పారు.

# వర్క్ ఫ్రమ్ హోమ్ ఇస్తారా..! ఫైన్ కడతారా ? ఢిల్లీ సర్కార్ అల్టిమేటం..!




హైదరాబాద్:ప్రతీ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థా తమ ఉద్యోగుల్లో 50 శాతం మందిని ఇంటి వద్ద నుంచే పని చేయించాలని ఢిల్లీ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.జాతీయ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం అంతకంతకూ తీవ్రమవుతోంది. ఇప్పటికే వాయు కాలుష్య సూచీ 498 పాయింట్లకు చేరిపోయింది. ఇది అత్యంత తీవ్ర స్థాయిలో కాలుష్య నియంత్రణ మండలి కూడా చెబుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో రోజూ ఆఫీసులకు ఉద్యోగుల్ని సాధ్యమైనంత త్వరగా తగ్గించి, ఇంటి దగ్గరి నుంచే పని చేయించాలనే డిమాండ్ పెరుగుతోంది. దీంతో ఢిల్లీ సర్కార్ ఇవాళ కంపెనీలకు తీవ్ర హెచ్చరిక చేసింది.ప్రతీ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థా తమ ఉద్యోగుల్లో 50 శాతం మందిని ఇంటి వద్ద నుంచే పని చేయించాలని ఢిల్లీ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు నిబంధనల్ని సవరించింది. ఈ రూల్ ను ఉల్లంఘించి ఉద్యోగుల్ని ఆఫీసులకు రప్పిస్తే తీవ్ర జరిమానాలు తప్పవని హెచ్చరికలు కూడా జారీ చేసింది. దీంతో కంపెనీలు ఆలోచనలో పడుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగుల్ని సైతం ఇంటి వద్ద నుంచే పని చేయాలని ఆదేశాలు ఇస్తున్నారు.మొన్న రాజధాని ఢిల్లీలో ఏక్యూఐ 498గా నమోదైన నేపథ్యంలో కాలుష్య నాణ్య నిర్వహణ కమిషన్ అత్యంత కఠినమైన గ్రాప్ 4 ఆంక్షల్ని తక్షణమే అమల్లోకి తెస్తున్నట్లు ప్రకటించింది. కాలుష్య నియంత్రణ ఆంక్షల కారణంగా నిర్మాణ పనులు నిలిచిపోవడంతో, ఇప్పటికే తమ వద్ద నమోదైన నిర్మాణ కార్మికులకు ఢిల్లీ ప్రభుత్వం రూ.10వేలు పరిహారం ప్రకటించింది. గత శనివారం నుండి సోమవారం వరకు దట్టమైన పొగమంచు రాజధానిని కమ్మేయడంతో పలు రోడ్డు ప్రమాదాలు, వాహనాల ప్రమాదాలు, విమాన రద్దు, ఆలస్యాలు చోటు చేసుకున్నాయి.గ్రాప్ 4 నిబంధనల ప్రకారం జాతీయ రాజధాని పరిధిలోని నోయిడా, గురుగ్రామ్, ఫరీదాబాద్ సహా అన్ని ప్రాంతాలలో ఐదు పాయింట్ల కార్యాచరణ ప్రణాళిక తప్పనిసరి చేశారు. నగరంలోకి బీఎస్-6 నిబంధనల కంటే తక్కువ ప్రమాణాలున్న ఢిల్లీయేతర వాహనాల ప్రవేశాన్ని ప్రభుత్వం నిషేధించింది. పొల్యూషన్ సర్టిఫికేట్లు లేని వాహనాలకు పెట్రోల్ పంపులలో పెట్రోల్, డీజిల్ పోయడాన్ని కూడా నిషేధిస్తామని ఇప్పటికే ప్రకటించారు. అలాగే 6 నుండి 9 తరగతులకు ఢిల్లీ, ఎన్సీఆర్ ప్రభుత్వాలు హైబ్రిడ్ విధానాన్ని (భౌతిక మరియు ఆన్‌లైన్ తరగతులు) అనుసరించాలని సూచిస్తున్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ముఖ్య కారణం ఇదే.. ఎట్టకేలకు రివీల్ చేసిన మంత్రి సీతక్క..



హైదరాబాద్: తెలంగాణలో రెండు విడతల్లో 8,566 పంచాయతీల్లో ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని మంత్రి సీతక్క తెలిపారు. గ్రామాలకు కేంద్రం నుండి రావాల్సిన నిధులు నేరుగా అందాలనే ప్రధాన ఉద్దేశంతోనే ఈ ఎన్నికలు నిర్వహించినట్లు ఆమె స్పష్టం చేశారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్ల లక్ష్యం కోసం ప్రభుత్వం పోరాడుతోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో చేయని పనిని, కాంగ్రెస్ ఏడాదిన్నరలోనే వేల సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లను అందించి చూపిందని వివరించారు. ఆదివాసీ సంస్కృతి, ఆత్మగౌరవంపై తప్పుడు ప్రచారం చేసేవారిని సహించేది లేదని, స్థానిక సంస్థల బలోపేతమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు.తెలంగాణలో స్థానిక సంస్థల బలోపేతమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పంచాయతీ ఎన్నికల ప్రాముఖ్యతను .. వాటిని నిర్వహించాల్సిన అవసరాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మీడియా ముఖంగా వివరించారు. ముఖ్యంగా గ్రామాలకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావాల్సిన నిధులు నేరుగా అందాలనే ఉద్దేశంతోనే ఈ ఎన్నికలు చేపట్టినట్లు ఆమె స్పష్టం చేశారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గత కొంతకాలంగా ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న పంచాయతీలకు పూర్తిస్థాయిలో నిధుల విడుదల జరగడం లేదని పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామాలకు చేరాలంటే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన పాలకవర్గం ఉండటం అనివార్యం. రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనలో స్థానిక సర్పంచుల పాత్ర కీలకం. అందుకే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు విడతల్లో 8,566 పంచాయతీల్లో ఎన్నికలను ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసిందని ఆమె తెలిపారు. ఇక డిసెంబర్ 17వ తేదీన చివరి విడత ఎన్నికలు జరగనున్నాయి. 3,752 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.బీసీ రిజర్వేషన్లపై వస్తున్న విమర్శలకు మంత్రి గట్టిగా బదులిచ్చారు. బీసీ కులగణన ఆధారంగా స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. దీనిపై కేంద్రంపై పోరాటం కొనసాగుతూనే ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. గ్రామస్థాయిలో అన్ని వర్గాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఈ సందర్భంగా గుర్తుచేశారు.గత ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణం అస్తవ్యస్తంగా ఉందని.. బిఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని సీతక్క మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు కనీసం పది ఇళ్లనైనా పేదలకు అందించలేదని విమర్శించారు. గడిచిన ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం వేల సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని వివరించారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, నిరుద్యోగులకు గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలు కల్పిస్తుంటే ఓర్వలేక కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సమ్మక్క-సారలమ్మ జాతర, ఆదివాసీ సంస్కృతిపై జరుగుతున్న అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ సహించదని మంత్రి హెచ్చరించారు. తాడ్వాయి ప్రాంతంలో ఆదివాసీ మహిళా ప్రజాప్రతినిధి గెలిస్తే భూములు లాగేసుకుంటారని ప్రచారం చేయడం నీచమైన రాజకీయమని ఆమె ధ్వజమెత్తారు. ఆదివాసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నం ఎవరు చేసినా ఉపేక్షించబోమని.. రాతి శిలలపై చెక్కిన ఆదివాసీ చరిత్ర ఎప్పటికీ అజరామరమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# ఆ వర్సిటీ ఏమైనా స్పెషలా.. 2008 నుంచి కరెంట్ బిల్లు చెల్లించకపోవడం ఏంటి..?ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు..



హైదరాబాద్: హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ యూనివర్సిటీ 2008 నుండి అంటే గత 17 ఏళ్లుగా సుమారు రూ. 118 కోట్ల కరెంట్ బిల్లు బకాయి పడటంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యుత్ శాఖ ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ వర్సిటీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక, అధికారుల తీరును తప్పుపట్టారు. సామాన్యులు వెయ్యి రూపాయలు కట్టకపోతే కనెక్షన్ కట్ చేసే అధికారులు, వర్సిటీకి ఇన్ని ఏళ్లుగా ఎందుకు వెసులుబాటు ఇచ్చారని ప్రశ్నించారు. ఈ భారీ బకాయిలపై పూర్తి వివరాలతో సూపరింటెండింగ్ ఇంజనీర్ వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.హైదరాబాద్‌లోని ప్రముఖ విద్యాసంస్థ గీతం డీమ్డ్ యూనివర్సిటీ విద్యుత్ బిల్లుల చెల్లింపు విషయంలో తీవ్ర వివాదంలో చిక్కుకుంది. గత 17 ఏళ్లుగా అంటే 2008 నుండి ఈ విద్యాసంస్థ ఒక్క రూపాయి కూడా విద్యుత్ బిల్లు చెల్లించలేదని వెల్లడి కావడంతో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం విస్మయం వ్యక్తం చేసింది. సుమారు రూ. 118 కోట్ల విద్యుత్ బకాయిలు పేరుకుపోవడమే కాకుండా.. అధికారులు దీనిపై మెతక వైఖరి ప్రదర్శించడంపై హైకోర్టు తీవ్రంగా మండిపడింది.ఈ కేసును విచారించిన జస్టిస్ నగేశ్ భీమపాక విద్యుత్ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణ సందర్భంగా కోర్టు చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. సామాన్య పౌరులు కేవలం వెయ్యి రూపాయల బిల్లు చెల్లించకపోయినా.. కనికరం లేకుండా విద్యుత్ కనెక్షన్ కట్ చేస్తున్న అధికారులు.. ఇన్ని కోట్లు బకాయి ఉన్న వర్సిటీపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. గీతం యూనివర్సిటీకి అదనంగా ఏమైనా ప్రత్యేక వెసులుబాటు ఉందా? లేక రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు మిన్నకుండిపోయారా? అని నిలదీశారు. 2008 నుండి అంటే దాదాపు మూడు వేర్వేరు ప్రభుత్వాలు మారినా, ఈ బకాయిల వసూలు ప్రక్రియ జరగకపోవడంపై కోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది.ఇటీవల టీజీఎస్పీడీసీఎల్ అధికారులు వర్సిటీకి రూ. 118 కోట్లు చెల్లించాలని నోటీసులు జారీ చేయడంతో.. ఆ నోటీసులను సవాల్ చేస్తూ గీతం యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. అయితే, సుదీర్ఘకాలంగా బిల్లులు చెల్లించకపోవడాన్ని సమర్థించుకోవడంపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ ఉదంతంపై పూర్తి వివరాలతో కూడిన అఫిడవిట్ దాఖలు చేయాలని, సూపరింటెండింగ్ ఇంజనీర్ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరై వివరణ ఇవ్వాలని జస్టిస్ ఆదేశించారు.ఈ వ్యవహారంలో విద్యుత్ శాఖ అధికారుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏటా ఆడిటింగ్ జరిగే క్రమంలో ఇన్ని కోట్ల బకాయిలు అధికారుల కంటపడకపోవడం వెనుక లోతైన లోపాలు ఉన్నట్లు తెలుస్తోంది. విద్యుత్ సంస్థలకు నష్టాలు వస్తున్నాయని ఛార్జీలు పెంచుతున్న తరుణంలో.. ఇలాంటి భారీ సంస్థల నుండి బకాయిలు వసూలు చేయడంలో వైఫల్యం చెందడంపై ప్రజల నుండి కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హైకోర్టు జోక్యంతోనైనా ఈ భారీ బకాయిలు ప్రభుత్వ ఖజానాకు చేరుతాయో లేదో వేచి చూడాలి.

# తెలంగాణలో చలిపులి పంజా.. 8 జిల్లాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు



హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత పెరిగి అనేక జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. దట్టమైన పొగమంచుతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లు జారీ చేసింది. మరో రెండ్రోజులు చలి కొనసాగే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు జారీ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా చలిగాలుల తీవ్రత విపరీతంగా పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ అసాధారణ వాతావరణ పరిస్థితుల కారణంగా అనేక జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. ముఖ్యంగా తెల్లవారుజామున, సాయంత్రం వేళల్లో దట్టంగా పొగమంచు కమ్ముకోవడంతో వాహనదారులు, సాధారణ ప్రజానీకం తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. పొగమంచు కారణంగా రోడ్డుపై దృశ్యత తగ్గిపోయి ప్రయాణాలు అత్యంత ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ అప్రమత్తమై పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్ హెచ్చరికలను జారీ చేసింది. ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

వాతావరణ శాఖ మంగళవారం వెల్లడించిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలో చలి తీవ్రత మరో రెండ్రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. ఈ సమయంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 డిగ్రీల నుంచి 4 డిగ్రీల వరకు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకపోవడం శ్రేయస్కరం. రాష్ట్రంలోని మొత్తం 8 జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల లోపు నమోదయ్యాయి. అంతేకాకుండా, 25 జిల్లాల్లో 14 డిగ్రీల లోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ముఖ్యంగా సంగారెడ్డి జిల్లాలోని కోహీర్‌లో అత్యల్పంగా 7.4 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ గణాంకాలు రాష్ట్రంలో చలి తీవ్రత ఏ స్థాయిలో ఉందో స్పష్టం చేస్తున్నాయి. వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈ చలిగాలుల నుండి తమను తాము కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.

చలికాలంలో తీసుకోవాల్సిన అత్యవసర జాగ్రత్తలు

ఈ తీవ్రమైన చలిగాలుల ప్రభావం నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలు కొన్ని కీలక జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలి.

శరీర ఉష్ణోగ్రత పడిపోకుండా ఉండేందుకు ఉన్ని దుస్తులు, స్వెట్టర్లు, శాలువాలు, మంకీ క్యాప్‌లు, చేతి తొడుగులు, సాక్స్‌లు వంటి వెచ్చని దుస్తులను ధరించాలి. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు వెళ్లినప్పుడు వీటిని విధిగా వాడాలి.

చలికాలంలో దాహం తక్కువగా ఉన్నప్పటికీ, శరీరం డీహైడ్రేషన్‌కు గురి కాకుండా ఉండేందుకు తరచుగా గోరువెచ్చని నీరు లేదా వేడి పానీయాలు తీసుకోవడం చాలా అవసరం.

శరీరంలో వేడిని ఉత్పత్తి చేసే, రోగనిరోధక శక్తిని పెంచే పౌష్టికాహారం తీసుకోవాలి. వేడి వేడి ఆహారం, తాజా పండ్లు, కూరగాయలు, నట్స్ తీసుకోవడం మంచిది.

ఇళ్లను వెచ్చగా ఉంచుకోవడానికి కిటికీలు, తలుపులు మూసి ఉంచాలి. గదిని వెచ్చగా ఉంచేందుకు హీటర్లను ఉపయోగిస్తే, సరైన వెంటిలేషన్ ఉండేలా చూసుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ బొగ్గు లేదా నిప్పును గది లోపల మండించడం సురక్షితం కాదు.

పొగమంచు దట్టంగా ఉన్న సమయంలో ప్రయాణాలు చేయకపోవడం ఉత్తమం. ఒకవేళ చేయాల్సి వస్తే, వాహనాల హెడ్‌లైట్లు, ఫాగ్‌లైట్లు ఆన్ చేసి, అత్యంత నెమ్మదిగా నడపాలి. పగటిపూట చలి తగ్గిన తర్వాతే పనులు ప్రారంభించడం మంచిది.

వృద్ధులు, చిన్నపిల్లలు హైపోథర్మియా (శరీర ఉష్ణోగ్రత అతిగా పడిపోవడం)కు త్వరగా గురవుతారు కాబట్టి, వారిని నిరంతరం వెచ్చగా ఉంచడం, వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించడం చాలా ముఖ్యం.

# Tackling climate change with green mobility




Climate change is no longer knocking on our doors — it's inside our homes. From Delhi's smogchoked air to Mumbai's unpredictable monsoons and the scorching heatwaves sweeping across the country, the evidence is all around us. The only question that remains is: how quickly can we respond? One of the most immediate and impactful ways to address this crisis lies in how we travel.Transport contributes nearly 23 per cent of global carbon emissions (Source: IEA). In India, road transport alone accounts for over 12 per cent of energy-related CO2 emissions (Source: RMI), a number that is growing rapidly with increasing urbanisation and rising vehicle ownership. India's mobility story needs a decisive shift toward sustainability.Electric vehicles (EVs), efficient public transport, walking, cycling, and shared mobility cannot remain niche solutions — they must become the new normal.This isn't just a strategy to lower emissions; it's a vision for cleaner air, healthier communities, and more liveable cities. Currently, our roads are dominated by petrol and diesel — powered vehicles. The consequences are all too familiar: deteriorating air quality, rising carbon levels, and escalating public health risks. A report by the Energy and Resources Institute (TERI) warns that if we do not act, transport emissions in India could increase sixfold in the coming decades. These issues are more than abstract concerns — they pose tangible risks to the daily lives and well-being of millions."There is cause for optimism. India's electric vehicle transition is gathering momentum. The Government has set clear and ambitious goals: by 2030, 30 per cent of new cars and 80 per cent of two and three-wheelers sold should be electric. Encouragingly, in Q1 of 2025, EV sales grew by more than 50 per cent compared to the previous year — an unmistakable sign that public acceptance of clean mobility is gaining ground. However, the real gamechanger lies not just in private electric vehicles, but in electrifying public transport — especially buses. These are the lifelines of our cities, connecting millions every day across socio-economic lines. An electric bus does far more than reduce tailpipe emissions.It eases noise pollution, lowers urban congestion, and replaces dozens of individual vehicles on the road. Brands like NueGo, GreenCell Mobility's electric intercity bus service, are already demonstrating how clean, comfortable, and safe electric transport can become a mainstream reality in India. Addressing climate change is not the sole responsibility of Governments or large corporations — it requires collective effort. Industry must lead with innovation, policymakers must create the right incentives, and citizens must embrace sustainable choices. Together, we must rethink how we move. Sustainable mobility is about more than clean fuel. It's about building a fairer, healthier, and more liveable India — for ourselves and for future generations. The path is clear. The technology exists. The time to act is now.

# A new benchmark in pilgrim governance



The Haj Suvidha App 2.0, embodies India's commitment to delivering dignified, efficient, and citizen-first services. This enhanced digital platform ensures that over 1.75 lakh Indian pilgrims undertake their sacred journey with greater safety and with comprehensive supportIn recent years, the Government of India has placed extraordinary emphasis on inclusive governance. Governance, that reaches every citizen, regardless of geography, background or belief. This is also clearly visible in its handling of the annual Haj pilgrimage.Far from a routine administrative exercise, it is a massive humanitarian, diplomatic, and logistical operation that spans nations and cultures. Guided by the ethos of Sabka Saath Sabka Vikas the Government has turned Haj management into a model of 21st-century service delivery.Every year, approximately 1.75 lakh pilgrims from India embark on the sacred Haj pilgrimage. Managing such a vast and sensitive operation, that spans four months, through the Haj Committee of India, in close coordination with the Kingdom of Saudi Arabia (KSA) is a feat of national coordination, diplomacy and service.The Government of India, through the Ministry of Minority Affairs, is ensuring that this spiritual journey is not only seamless but also dignified, inclusive, and technologically empowered. In its unflinching commitment to serving all communities without bias, the Government is transforming the Haj experience into one of the most advanced public service operations ever undertaken abroad.The Haj Suvidha App was launched by the Government of India in 2024, to simplify and enhance the pilgrim experience, by offering real-time access to information such as accommodation, transport and flight details including details of State Haj Inspectors attached to each pilgrim as well as nearest healthcare and transportation facilities. The App also enables grievance submission and tracking, baggage tracking, emergency SOS features, spiritual content, and real-time notifications.The App was installed last year by more than 67,000 pilgrims, indicating a high rate of acceptance. Over 8000 grievances and more than 2000 SOSs were raised and responded to by the administrative setup established for the Hajis by the Indian Government in the KSA. The SOS and lost pilgrim features were most lauded for tracking and reaching out to lost pilgrims and providing emergency medical assistance to pilgrims in need.The App's feedback — driven architecture allows continuous enhancements throughout the pilgrimage. Insights derived from the App during Haj-2024 served as key inputs for formulating the Haj Policy and Guidelines for 2025.These data — backed decisions exemplify the Government of India's model of responsive governance for its citizens. Building upon this success in 2024, the Government has now launched Haj Suvidha App 2.0 covering the entire gamut of Haj and creating a truly end-to-end digital solution for the pilgrims.Haj 2.0 embraces the entire Haj lifecycle from digital submission of pilgrim application, selection (Qurrah), publication of waitlists, payment integration, issuance of Adahi coupons, and cancellation and refund processes. The updated App offers smooth integration with banking networks, enabling pilgrims to make payments via UPI, debit/credit cards, and Internet banking. Real-time flight schedules and electronic boarding passes are also provided to facilitate easier travel. The App has been augmented with a pedometer feature, aimed at inculcating in the pilgrims, a habit of walking so that they build the stamina required for the arduous journey ahead.Real-time weather updates for aiding pilgrims have also been added, to help pilgrims withstand extreme climatic conditions as well as keep them healthy and hydrated. The Indian Haj Medical Contingent is rated as the best and provides world-class medical services to pilgrims through a network of field hospitals and dispensaries established during Haj at Makkah and Madinah. A network of ambulances provides emergency medical support. The e-health card and e-hospital module of the Ministry of Health has been integrated with the App this year, leading to seamless admissions and treatment for the pilgrims. This shall also enhance the quality of data available to the doctors for treatment and provide optimum medical service to the pilgrims for Haj 2025. The much — appreciated luggage tracking system of the App has been further upgraded with RFID — based tagging which shall streamline the process of tracking missing luggage and ensure the highest level of service delivery.Navigation of Haj rituals has been transformed by digital mapping of the Mashaer region, including Mina, Arafat, and Muzdalifa. Campsites are identified and tracked on the map to guide pilgrims to their destination and minimize their risk of getting lost in the extreme heat of the desert. Features such as Namaz alarms, Qibla compass, and location — based mapping of hospitals, bus stops, service centres, and Indian mission offices significantly enrich the overall experience and convenience of the pilgrims.A chatbot driven by AI has been included as a digital personal assistant to answer regular questions in a conversational tone, providing instant assistance and advice. This holistic set of features is indicative of the Government's intention to not only leverage technology as a means of service delivery but also as a tool that empowers dignity, convenience, and enablement for everyone, including those on a spiritual path.The Haj Suvidha App 2.0 is a path breaker in India's digital public infrastructure and stands as a testament to the vision of the Government of India to ensure that governance extends to every citizen in a meaningful way. Harnessing the power of technology, India is setting new international standards for pilgrim management, providing a seamless, secure, and spiritually enhancing experience for its citizens.In conclusion, the Government of India's approach to Haj management exemplifies a transformative vision of inclusive and citizen-centric governance. Through strategic planning, technological innovation, and a deep sense of responsibility, the annual Haj pilgrimage has evolved into a benchmark of modern service delivery. The Haj Suvidha App 2.0 is not just a technological tool — it is a reflection of the government's unwavering commitment to accessibility, dignity, and care for every pilgrim. From real-time assistance and medical integration to digital mapping and AI support, every feature is tailored to ensure safety, comfort, and spiritual focus.The seamless coordination between ministries, the Kingdom of Saudi Arabia, and on — ground personnel underscores IndiaFs growing capacity for responsive, empathetic governance.As we move into Haj 2025, this model stands as a testament to what is possible when governance places people at the heart of its mission — ensuring no citizen is left behind, even on the most sacred of journeys.

# Green revolution rooted in cooperation, consciousness and climate justice

Imagine a future where every Indian village isn't just an agricultural base, but a living, breathing factory of green energy — where cow dung becomes currency, where climate action is as common as sowing seeds, and where our farmers are not just cultivators, but guardians of the Earth. With the visionary announcement by Union Home and Cooperation Minister Amit Shah to institutionalise three new Multistate Cooperative Societies for cow dung management, carbon credit valuation and compressed biogas (CBG) production within the cooperative framework, India has moved beyond mere climate rhetoric. We are entering an era of grassroots-led green revolution, and this time, it is not about food alone, it is about energy, ecology, and equity.This bold shift isn't just administrative, it is civilisational. It marks a new model for climate governance rooted in the soil of Bharat, powered by its villages, and held together by the time-tested values of Sahuarita (cooperation). For decades, the climate debate was dominated by distant capitals, high-level negotiations, and top-down frameworks. But India has flipped the script. Through the Cooperative Economic Framework, we are building a decentralised climate economy from the ground up, starting from Primary Agricultural Co-op Societies (PACS) and scaling to national-level apex cooperative institutions. This isn't just a new economic model, it is a new democratic environmentalism, where the farmer becomes the financier of a greener future, and the village becomes the vanguard of net-zero ambition.Every PACS has a potential climate command centre. These grassroots institutions, long associated, are now being repositioned as gateways to carbon markets and bio-energy hubs.Imagine decentralised biogas sprouting in every block, feeding clean energy into the rural economy, generating carbon credits that can be monetised globally, and creating a new stream of income for farmers, especially in rain-fed, tribal, and hilly regions. From the cow shed to the carbon exchange, the entire value chain can now be organised, monitored, and scaled through the cooperative economic framework.Integral to this transformation is the restructuring of rural resource cycles, especially around fodder management, water governance, and the dead cattle economics. Millions of farmers struggle due to erratic fodder availability and mismanaged water resources, which in turn affect livestock productivity and rural resilience. Simultaneously, dead cattle markets, often a source of environmental decay and social tension, remain underutilised economic zones. By creating a multistate cooperative dedicated to integrated livestock resource management, India can formalise and monetise these neglected rural streams. Fodder banks, decentralised water recharge systems, and organised carcass processing units can provide dignified employment, biofertilizers, organic leather, and feedstock for CBG plants. Such a cooperative would not only uplift rural livelihoods but create a closed-loop bio-economy — fueling agriculture, improving nutrition, restoring ecology, and generating revenue across multiple layers of rural society. It is not merely a reform — it is a rural renaissance waiting to be unlocked.And the beauty of this approach lies in its inclusivity. The PACS-to-Apex structure ensures that no region is left behind — not the snowbound villages of Uttarakhand and Himachal Pradesh, not the fragile communities of the Northeast, and certainly not the border settlements of Ladakh or Arunachal. In these places, traditional economic activities are constrained by geography, but the bioeconomy of cow dung and carbon offers a rare opportunity — one that aligns with the region's cultural values, ecological needs, and national priorities. When farmers in these areas gain the ability to generate income from climate stewardship, they are not just contributing to GDP — they are also strengthening national security. A prosperous border village is a stable border village. When livelihoods are secure, migration is reduced, local pride is restored, and external threats are diminished. The World Cooperation Economic Framework offers the architecture to take this model to scale. It ensures that financing, training, policy guidance, and market access do not remain siloed. It connects the micro to the macro. It allows the smallest PACS in a tribal hamlet to link with global climate finance and ESG funds. It transforms cow dung — a symbol of rural India's ignored potential — into a goldmine for clean energy, carbon credits, organic farming, and rural employment. Through this, India isn't just creating a circular economy — it is building a circular civilisation.This is more than a Government scheme — it is a spiritual call to action. A call to revive our ancient ethos of living in harmony with nature now rearmed with modern science, blockchain traceability, and global carbon accounting. It is a call to stand tall on the world stage — not as climate victims begging for compensation, but as climate victors offering solutions. This is our surgical strike — not through bullets, but through biogas, not with missiles, but with methane management, not by harming — but by healing the Earth through cooperationWe are witnessing a new economic independence movement — this time against carbon dependency and global climate injustice. As the world watches, India rises. And it rises not from the skyscrapers, but from its soil, its villages, and its unyielding cooperative spirit.From Sahkarita se Samriddhi to Sahkarita se Sanrakshan, the cooperative model is no longer just about managing credit — it is now India's frontline defence in the fight for global climate equity and national unity.Let the world take note "When Bharat's villages rise, the Earth heals — and the Nation stands stronger". Let us remember that this journey is not just economic or environmental; it is deeply spiritual. This is the Vedic economics meeting of 21st-century governance. This is Yajna — a collectivesacrifice and contribution, where every farmer, every cow, every drop of water, and every seed of cooperation becomes part of a sacred offering to protect the Earth and uplift the Nation.Let the world understand this clearly, India's climate action is not born of compulsion, but of conviction rooted in consciousness. And as Bharat's villages rise once again in the light of Sahkarita, the prayers of our ancestor's echo in unison,May all be happy, may all be healthy, may all see auspiciousness, and may none suffer." This is the dharma of cooperation. This is the soul of India rising.




# The rebel poet who roared against Empire

Through defiant poetry, soul-stirring songs and justice-driven prose, Nazrul emerged as a symbol of resistance and unity. As we mark his 126th birth anniversary, his legacy still echoes — challenging injustice and stirring conscience In the grand arena of India's fight for freedom, Kazi Nazrul Islam's voice roared like a tempest, shattering the stillness of colonial oppression. Known affectionately as the Bidrohi Kobi (the Rebel Poet), Kazi Nazrul's verses, prose and melodies pulsed with an unyielding spirit of defiance, fervent nationalism, and profound humanism.He transcended the role of a mere poet. He was a cultural luminary, a visionary who wielded his pen as a sword, igniting revolutionary fervour with every drop of ink. As Pulak Kumar Das of Kalinagar Mahavidyalaya, West Bengal, perfectly encapsulates, "Nazrul strives boldly to decolonise the territory of the Indian subcontinent through the voice in his rebellious poetry."Born into a humble Muslim family on May 24, 1899, in Churulia village, Asansol subdivision, Burdwan district of undivided Bengal, Kazi Nazrul Islam was the son of Kazi Fakir Ahmad and Zaheda Khatun. He fearlessly employed his powerful poetry as a tool for decolonisation across the Indian Subcontinent against the British Raj, through his literary works like 'Jugobani' (The Message of the Age), 'Rudra Mangal' (The Violent God), 'Anandamoyir Agamone' (The Advent of Coming of Joy,1922), and his publication 'Dhumketu' (The Comet).Kazi Nazrul Islam's literary power goes beyond mere words; it awakens the Bengali consciousness in general and societal consciousness per se — through time. His poetry, prose and music combine to form a rich expression of revolutionary thought and deep emotion, weaving together themes of social justice, equality, and nationalism with remarkable skill. His poetry resonates with a visceral intensity, channelling the collective pain and hopes of the oppressed.His involvement in the Indian



Independence movement drew the ire of the British authorities, leading to his imprisonment. But Nazrul's revolutionary spirit remained unbroken, evidenced by his writing. 'Rajbandir Jabanbandi' (Deposition of a Political Prisoner) — is one such masterpiece that documents Nazrul's experience and perspective. Further, his literary works delved into the lives and struggles of the marginalised masses in the undivided Bengal, championing their emancipation and thereby igniting a fire in millions of Indians, urging them to rise against all forms of socio-political and economic oppression.One of Nazrul's poems, Bidrohi (The Rebel), published in 1922, running into almost seventeen stanzas, marked a literary earthquake in Bengali poetry. It was unapologetically fierce, infused with mythic allusions, and defied the passive tone prevalent among poets of the time.Nazrul did not merely write — he roared with defiance. Through poems like Bhangar Gaan (The Song of Destruction) and fiery writings in Dhumketu (The Comet), he scathingly attacked British colonial rule. His mission was India's liberation. Pulak Kumar Das, in his June 2024 paper "Kazi Nazrul Islam — The Voice of Protest Against British Rule" (JETIR, Vol. 11, Issue 6), notes Nazrul's arrest in 1923 for his fearless critiques. As Nazrul declared, "I am a poet, sent by God to speak the unspoken Truth... I have not rebelled against a mere King; I have rebelled against injustice." Even books like Jugbani and Bisher Banshi were also banned.In the area of songwriting, Kazi Nazrul composed nearly 4,000 songs, now collectively known as Nazrul Geeti. These compositions were (read are) far more than just melodies, they're powerful expressions of justice and spirituality. Even today, they continue to be performed on various platforms around the world by artists dedicated to this unique musical genre. The rebel poet and writer masterfully fused folk, classical, and Sufi traditions, channelling, both divine yearning and revolutionary fervour. His songs, such as "Amar Shonar Bangla" (My Golden Bengal) and "Dolonchapa," (swinging or undulating Jasmine), radiated lyrical grace and patriotic pride. As Abu Rayhan observes in his paper "Kazi Nazrul Islam and His Impact on Bengali Culture and Society," "Nazrul's music transcended barriers of class, caste, and creed," becoming a unifying force in Bengal's cultural identity. "His songs, imbued with themes of love, longing, patriotism, and spiritual devotion," Rayhan writes, "resonated deeply with the masses," weaving a timeless musical legacy that still stirs hearts across generations.A similar sentiment echoes in Bidrohi Kobi's essays and articles, where the author-poet critiques the unjust social order with a passionate call for equality. In his powerful piece 'Samyabadi' (The Communist), Nazrul envisions a classless society grounded in 'socialism and human solidarity.' With compelling rhetoric, he champions the cause of the working class and denounces capitalist exploitation. His prose becomes "a clarion call for revolutionary change," urging readers to confront injustice and work towards a just future, embodying his lifelong commitment to social justice, dignity, and collective emancipation.Kazi Nazrul Islam also transcended the conventional boundaries of his Muslim faith to compose a mesmerising collection of devotional songs, particularly those dedicated to Goddess Kali, popularly called 'Shyama Sangeet', that are not merely hymns, but profound expressions of a soul deeply immersed in the divine mother's fierce yet compassionate embrace.Rachel Fell McDermott, (Professor of Asian and Middle Eastern Cultures, specializing in South Asia, especially India and Bangladesh) observes in her work on "Encountering Kali" that, "Nazrul's Kali songs are a remarkable example of how a poet from an ostensibly different religious background could not only understand but also profoundly articulate the devotee's intimate relationship with the Goddess, imbuing his verses with a unique blend of passion, surrender, and a revolutionary spirit that saw in Kali the embodiment of liberation." This fusion of fervent devotion with an inherent rebellious streak made Nazrul's Kali songs resonate deeply with a diverse audience, solidifying his unique position in the pantheon of Bengali devotional literature.These songs, suffused with intense emotion and raw surrender, reflect a unique confluence of bhakti (devotion) and rebellion, where Nazrul sees Kali not only as a divine Mother but also as a symbol of cosmic energy, justice, and transcendence.The legacy of Kazi Nazrul Islam is multifaceted and enduring, continuing to inspire and influence Bengali culture, literature, music, and social discourse even after 126 years, as we celebrate his 126th birth anniversary on May 24. His designation as the 'National Poet of Bangladesh' underscores his monumental importance. As societies grapple with divisiveness and extremism, Nazrul's call for humanism and interfaith harmony provides a powerful counter-narrative. Let we cleanse our hearts!







## అన్న వెళ్లిన చోటుకే తమ్ముడు.. ఆ స్పిన్నర్ కోరికను మన్నించిన సీఎస్కే!



ఐపీఎల్ 2026 మినీ వేలంలో టీమిండియా లెగ్ స్పిన్నర్ రాహుల్ చాహర్‌ను అదృష్టం వరించింది. గత సీజన్లలో అంతంత మాత్రంగానే రిజల్ట్ సాధించినప్పటికీ.. ఈ సారి వేలంలో రాహుల్ చాహర్ కోసం ఫ్రాంచైజీలు ఆసక్తి చూపాయి. చివరకు చెన్నై సూపర్ కింగ్స్ భారీ మొత్తాన్ని వెచ్చించి రాహుల్ చాహర్‌ను తమ గూటికి చేర్చుకుంది. రాహుల్ చాహర్ రూ.1 కోటి బేస్ ధరతో వేలంలోకి వచ్చాడు. రాహుల్ చాహర్ కోసం పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీల మధ్య గట్టి పోటీ నెలకొంది. చివరకు రూ.5.20 కోట్లకు సీఎస్కే అతడిని దక్కించుకుంది. ఆసక్తికరమైన విషయమేమిటంటే.. రాహుల్ చాహర్ అన్న దీపక్ చాహర్ గతంలో చాలం కాలం పాటు సీఎస్కేలో కీలక బౌలర్‌గా రాణించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తమ్ముడు కూడా అదే జట్టులో చేరడం విశేషం.26 ఏళ్ల రాహుల్ చాహర్ 2017లో రైజింగ్ పుణె సూపర్‌జెయింట్స్ ద్వారా ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత ముంబై ఇండియన్స్ జట్టులో చేరి స్టార్‌గా ఎదిగాడు. 2018-2021 మధ్య కాలంలో ముంబై ఇండియన్స్ తరపున అద్భుతంగా రాణించి టీమిండియాలో చోటు సంపాదించాడు. 2022లో పంజాబ్ కింగ్స్ జట్టు అతడిని రూ.5.25 కోట్లకు కొనుగోలు చేసింది. అక్కడ మూడు సీజన్లలో వరుసగా 14, 8, 10 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున కేవలం ఒక్క మ్యాచ్ మాత్రమే ఆడే అవకాశం లభించింది.వేలానికి ముందే రాహుల్ చాహర్ ఓ ఇంటర్వ్యూలో తన మనసులోని మాటను బయటపెట్టాడు. రాజస్థాన్ తన సొంత రాష్ట్రం కావడంతో రాజస్థాన్ రాయల్స్ లేదా తన బౌలింగ్ శైలికి సరిపోయే చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో ఆడాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు."చెన్నైలోని చెపాక్ స్టేడియంలో నా బౌలింగ్ రికార్డు చాలా బాగుంది. అక్కడ బంతికి లభించే టర్న్ నా బౌలింగ్‌కు బాగా సరిపోతుంది" అని రాహుల్ పేర్కొన్నాడు. ఈ క్రమంలో రాహుల్ చాహర్ కోరుకున్నట్లుగానే చెన్నై సూపర్ కింగ్స్ జట్టు అతడిని భారీ ధరకు కొనుగోలు చేయడం గమనార్హం.గణాంకాల ప్రకారం.. రాహుల్ చాహర్ చెపాక్ మైదానంలో ఆడిన 9 మ్యాచ్‌ల్లో 15.92 సగటుతో 14 వికెట్లు పడగొట్టాడు. ఇక్కడ రాహుల్ చాహర్ ఎకానమీ రేటు కేవలం 6.19 మాత్రమే ఉండటం విశేషం. ఈ అద్భుతమైన ట్రాక్ రికార్డును దృష్టిలో పెట్టుకునే ధోనీ సేన అతడిని జట్టులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ వేలంలో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ రూ. 25.20 కోట్లతో కేకేఆర్ జట్టులో చేరి రికార్డు సృష్టించగా.. అన్‌క్యాప్డ్ ప్లేయర్లు ప్రశాంత్ వీర్, కార్తీక్ శర్మలను కూడా సీఎస్కే భారీ ధరకు దక్కించుకుంది.

## పట్టుబట్టిన ఆర్సీబీ.. ఎవరీ మంగేష్ యాదవ్?

ఐపీఎల్ అంటేనే రాత్రికి రాత్రే సామాన్యులను కోటీశ్వరులను చేసే వేదిక. ఐపీఎల్ 2026 మినీ వేలంలో సరిగ్గా ఇదే జరిగింది. ఇప్పటివరకు పెద్దగా ఎవరికీ తెలియని ఓ కుర్రాడి కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) ఏకంగా రూ.5.20 కోట్లు వెచ్చించి అందరినీ ఆశ్చర్యపరిచింది. అతనే మధ్యప్రదేశ్‌కు చెందిన లెఫ్టార్మ్ పేసర్ మంగేష్ యాదవ్.మంగేష్ యాదవ్ మధ్యప్రదేశ్‌కు చెందిన 24 ఏళ్ల లెఫ్టార్మ్ పేస్ ఆల్‌రౌండర్, చివర్లో వచ్చి దూకుడుగా ఆడటం అతని స్పెషాలిటీ. 2002, అక్టోబర్ 10న జన్మించిన మంగేష్ యాదవ్ అద్భుతంగా యార్కర్లను సంధించగలడు. క్రికెట్‌లో లెఫ్టార్మ్ బౌలర్లకు ఉండే డిమాండ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో కచ్చితమైన యార్కర్లు వేయడం మంగేష్ ప్రత్యేకత.వేలంలో మంగేష్ యాదవ్ బేస్ ధర కేవలం రూ. 30 లక్షలు మాత్రమే. కానీ వేలం ప్రారంభం కాగానే ఆర్సీబీ ఏమాత్రం తడుముకోకుండా బిడ్డింగ్ మొదలుపెట్టింది. మధ్యలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (%ూ=ు%) కూడా పోటీకి రావడంతో ధర అమాంతం పెరిగిపోయింది. చివరికి పట్టువదలని ఆర్సీబీ రూ. 5.20 కోట్లు చెల్లించి ఈ యువ సంచలనాన్ని దక్కించుకుంది.జాతీయ స్థాయిలో మంగేష్ ఆడింది కేవలం రెండు టీ20 మ్యాచ్‌లు మాత్రమే. కానీ మధ్యప్రదేశ్ టీ20 లీగ్‌లో ఇతను సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. గ్వాలియర్ చీతాస్ జట్టు తరపున ఆడిన మంగేష్, కేవలం 6 మ్యాచ్‌ల్లోనే 16 వికెట్లు పడగొట్టాడు. ఇతని బౌలింగ్ సగటు 12.00 మాత్రమే ఉండటం విశేషం. టోర్నమెంట్‌లో మూడు సార్లు 4 వికెట్ల హాల్ సాధించి సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. ఆర్సీబీ స్టార్ బ్యాటర్ రజత్ పాటిదార్‌తో కలిసి ఒకే జట్టులో ఆడటం వల్ల మంగేష్ యాదవ్ ప్రతిభ గురించి ఆర్సీబీ మేనేజ్‌మెంట్‌కు ముందే స్పష్టమైన సమాచారం ఉంది.ప్రస్తుతం ఆర్సీబీ జట్టులో ప్రధాన లెఫ్టార్మ్ పేసర్‌గా యశ్ దయాల్ ఉన్నాడు. అయితే అతని ఫిట్‌నెస్ లేదా లభ్యతపై ఏవైనా సందేహాలు ఉంటే, మంగేష్ యాదవ్ ఒక పక్కా బ్యాకప్‌గా ఉంటాడని జట్టు యాజమాన్యం భావిస్తోంది. కొత్త బంతితో వికెట్లు తీయడమే కాకుండా, చివరి ఓవర్లలో పరుగులు నియంత్రించగల సామర్థ్యం మంగేష్ సొంతం. విరాట్ కోహ్లీ వంటి దిగ్గజం ఉన్న జట్టులో, కోట్లు పెట్టి కొన్న ఈ యువ బౌలర్ వచ్చే సీజన్‌లో ఎంతవరకు రాణిస్తాడో చూడాలి.

# సంక్రాంతికి ముందు క్రిస్మస్ ఛాంపియన్ అయ్యేది ఎవరు..?



ప్రతి సంవత్సరం లాగానే ఈ సంక్రాంతికి కూడా.. భారీ బడ్జెట్ సినిమాలు రానున్నాయి. అయితే అంతకన్నా ముందు..ఈ క్రిస్మస్ వారం... మీడియం బడ్జెట్ సినిమాలు బాక్స్ ఆఫీస్ దగ్గర పోటీపడనున్నాయి.ప్రస్తుతం అఖండ 2..మినహా సంక్రాంతి వరకు పెద్ద స్టార్ హీరో సినిమా లేకపోవడంతో మిడ్ బడ్జెట్ సినిమాలకు మంచి అవకాశం వచ్చింది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవడానికి.. శంభాల.. ఛాంపియన్ సినిమాలు బాక్సాఫీస్ పోటీలోకి దిగుతున్నాయి. ఇప్పటికే ఈ రెండు సినిమాలపై మంచి అంచనాలు నెలకొన్నాయి.ముందుగా శంభాల విషయానికి వస్తే..ఈ సినిమా హీరో ఆది సాయికుమార్‌కు చాలా కీలకం. గత కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో..ఈ సినిమా ఆయనకు కమ్‌బ్యాక్‌గా మారుతుందనే ఆశలు ఉన్నాయి. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం..ఈ సినిమా కథ బలంగా ఉండటమే కాకుండా ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఉన్నాయట. ప్రమోషన్స్ కూడా బాగా చేస్తున్నారు. ఇప్పటికే పోస్టర్లు, టీజర్లు సినిమాపై ఆసక్తిని పెంచాయి. కంటెంట్ కనెక్ట్ అయితే.. శంభాల బాక్సాఫీస్ దగ్గర సర్ప్రైజ్ ఇవ్వొచ్చని పలువురు భావిస్తున్నారు.ఇక మరోవైపు ఛాంపియన్ సినిమా కూడా మంచి బజ్ తెచ్చుకుంది. రోషన్ మేకా హీరోగా.. నటించిన ఈ సినిమా స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందింది. ఈ సినిమా నుంచి ఇటీవల విడుదలైన.. గిరగిర.. పాట సినిమాపై ఆసక్తిని పెంచాయి. ఈ పాటలో హీరోయిన్ స్క్రీన్ ప్రెజెన్స్‌కి కూడా పాజిటివ్ టాక్ వచ్చింది. యువతతో పాటు కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఉండటంతో..ఈ హాలిడే సీజన్‌లో క్లిక్ అవ్వడానికి.. ఈ సినిమాకు మంచి అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు పంచదార వేస్తున్నాయి. అంతేకాకుండా ఈ సినిమాతో శ్రీకాంత్ కొడుకు కూడా తన ఎంతో రుజువు.. చేసుకోవాలని ఎదురుచూస్తున్నారు.మరోపక్క శంభాల, ఛాంపియన్‌తో పాటు ఈషా, అన్నగారు వస్తారు, దండోరా, మార్క్, వృషభ, పఠాన్, వానర వంటి సినిమాలు కూడా విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. వీటిలో కొన్ని డబ్బింగ్ సినిమాలు కాగా.. కొన్ని చిన్న బడ్జెట్ సినిమాలు.మొత్తానికి డిసెంబర్ చివరి వారంలో దాదాపు ఎనిమిది సినిమాలు థియేటర్లలోకి రాబోతున్నాయి. చివరికి ఏ సినిమా గెలుస్తుందో వేచి చూడాలి. సంక్రాంతి పెద్ద సినిమాల రాకముందు..ఈ క్రిస్మస్ సీజన్‌లో తెలుగు బాక్సాఫీస్ దగ్గర ఆసక్తికరమైన పోటీ కనిపించబోతోంది.

# మనోజ్ డేవిడ్ రెడ్డి సినిమాలో కనిపించనున్న ఇద్దరు స్టార్ హీరోలు...!



ఈ మధ్యనే మిరాయి చిత్రంతో.. తనేంటో మరోసారి రుజువు చేసుకున్నారు.. మంచు మనోజ్. దొంగ దొంగది సినిమాతో హీరోగా అడుగుపెట్టిన ఈ మంచు వారసుడు.. తన సెకండ్ ఇన్నింగ్స్ లో.. నెగిటివ్ పాత్రలవైపు కూడా మగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలోనే మిరాయి చిత్రంలో విలన్ గా కనిపించి ఆకట్టుకున్నారు.ఇక ఈ సెకండ్ ఇన్నింగ్స్ లోనే.. హీరోగా డేవిడ్ రెడ్డి.. అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న డేవిడ్ రెడ్డి సినిమా ఇప్పటికే దక్షిణాది సినీ వర్గాల్లో ఆసక్తి కలిగిస్తుంది. షూటింగ్ ఇంకా ప్రారంభం కాకముందే ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఏర్పడటానికి.. ప్రధాన కారణం ఈ సినిమా కాస్టింగ్ అప్‌డేట్స్.ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం..ఈ చిత్రంలో కీలక అతిథి పాత్రల కోసం ఇద్దరు సూపర్ స్టార్స్ ని సంప్రదించారంట. టాలీవుడ్ నుంచి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్.. ఓ స్వాతంత్ర్య సమరయోధుడి పాత్ర కోసం అడిగినట్లు తెలుస్తోంది. అయితే ఈ పాత్రపై రామ్ చరణ్ ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని సమాచారం.మరోవైపు.. కోలీవుడ్ స్టార్ సింబు..ఈ చిత్రంలో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. మనోజ్ కి సింబు మంచి ఫ్రెండ్ అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మనోజ్ అడగగానే ఈ హీరో ఒప్పుకున్నారు అని వినికిడి. ఇక ఈ ముగ్గురు హీరోలు కలిసి కనిపిస్తే ఈ సినిమాకి క్రేజ్ మరింత రెట్టింపు అవ్వడం ఖాయం.ఇక ఈ సినిమాలో మనోజ్.. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడే ధైర్యమైన తిరుగుబాటు వీరుడిగా కనిపిస్తారు అని తెలుస్తోంది. బ్రిటిష్ పాలకులపై పోరాటం చేసే పాత్ర ఇది అని కూడా సమాచారం.ఈ సినిమా కథ 1897 నుంచి 1922 మధ్య కాలాన్ని నేపథ్యంగా తీసుకుని సాగుతుంది. ఆ కాలంలో జరిగిన పోరాటాలు, త్యాగాలు, భావోద్వేగాలు ఈ కథలో ప్రధానంగా ఉంటాయి. బ్రిటిష్ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న అన్యాయాలపై ఈ సినిమా కథ నడుస్తుందంట. ఈ చిత్రానికి హనుమ రెడ్డి యక్కంటి దర్శకత్వం వహిస్తున్నారు. మోటుకూరి భరత్, నల్లగంగుల వెంకట్ రెడ్డి.. ఈ సినిమాను వెల్వెట్ సౌల్ మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.ఇక ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన.. టైటిల్ పోస్టర్.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. మనోజ్ ముఖాకారంలో టైటిల్ డిజైన్ చేయడం అందరిని ఆకట్టుకుంది. "మద్రాస్ ప్రెసిడెన్సీలో జన్మించి, ఢిల్లీలో పెరిగి, ఇప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కుదిపేస్తున్నాడు" అనే ట్యాగ్‌లైన్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. మరి ఈ సినిమా ఈ హీరోకి ఎలాంటి ఫలితం ఇస్తుందో.. వేచి చూడాలి.

# అవతార్ 3 తెలుగు డైలాగ్స్.. ఈసారి కూడా అతనేనా?



ప్రపంచ సినీ చరిత్రలో అద్భుతాలు సృష్టించిన అవతార్ సిరీస్ నుంచి ఇప్పుడు మూడో భాగం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. జేమ్స్ కామెరూన్ సృష్టించిన ఈ విజువల్ వండర్ కోసం ఇండియాలోని సినిమా ప్రేమికులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లో హాలీవుడ్ సినిమాలకు మంచి మార్కెట్ ఉంది. అందుకే ఇక్కడ రీజినల్ భాషల్లో ఈ సినిమాను చాలా ప్రతిష్టాత్మకంగా విడుదల చేస్తున్నారు.అయితే ఇప్పుడు సినిమా రిలీజ్ కు సిద్ధంగా ఉన్న సమయంలో తెలుగు వెర్షన్ గురించి ఒక ఆసక్తికరమైన చర్చ ఫిలిం సర్కిల్స్ లో నడుస్తోంది. అదే ఈ సినిమాకు తెలుగు మాటలు ఎవరు రాశారు అనేది. సాధారణంగా ఒక పరభాషా సినిమా మన దగ్గర విజయం సాధించాలంటే అందులో డబ్బింగ్ క్వాలిటీ చాలా ముఖ్యం. అందులోనూ అవతార్ లాంటి సినిమా అన్నప్పుడు మాటలు ప్రేక్షకుడి గుండెకు హత్తుకునేలా ఉండాలి.గతంలో వచ్చిన అవతార్ 2 సినిమాకు టాలీవుడ్ ప్రముఖ నటుడు, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల తెలుగు డైలాగ్స్ అందించారు. ఆయన కేవలం అనువాదం లాగా కాకుండా, మన తెలుగు నేటివిటీకి, ఆ భావోద్వేగాలకు తగ్గట్టుగా మాటలు రాశారు. అందుకే ఆ సినిమా తెలుగులో కూడా పెద్ద హిట్ అయ్యింది. ఆ మాటల వల్ల సినిమాలోని ఎమోషన్స్ మన ఆడియెన్స్ కు బాగా కనెక్ట్ అయ్యాయి.అయితే ఇప్పుడు అవతార్ 3 విషయానికి వచ్చేసరికి.. ఈ సినిమాకు కూడా శ్రీనివాస్ అవసరాలనే పని చేశారా లేక వేరే ఎవరితోనైనా రాయించారా అనే విషయంపై క్లారిటీ లేదు. సాధారణంగా హాలీవుడ్ సినిమాలకు డబ్బింగ్ చెప్పే రచయితల పేర్లను నిర్మాణ సంస్థలు పెద్దగా హైలైట్ చేయవు. పోస్టర్ల మీద కూడా వారి పేర్లు కనిపించవు. ప్రస్తుతం ఇండస్ట్రీలో వినిపిస్తున్న టాక్ ప్రకారం ఈసారి కూడా శ్రీనివాస్ అవసరాలనే మాటలు రాసి ఉండవచ్చని అంటున్నారు.ఎందుకంటే రెండో భాగానికి ఆయన పనితనం బాగా కుదిరింది కాబట్టి, మేకర్స్ ఆయన్నే కంటిన్యూ చేసి ఉంటారని ఒక అంచనా. మరోవైపు శ్రీనివాస్ అవసరాల ప్రస్తుతం తన సొంత సినిమాలతో, నటనతో కాస్త బిజీగా ఉన్నారు. ఒకవేళ డేట్స్ కుదరక ఆయన తప్పుకుంటే, రెగ్యులర్ గా డబ్బింగ్ సినిమాలకు రాసే రచయితలతో పని కానిచ్చేసి ఉండే అవకాశం కూడా లేకపోలేదు.అవతార్ 2 రిలీజ్ సమయంలో శ్రీనివాస్ స్వయంగా మీడియా ముందుకు వచ్చి ఇంటర్వ్యూలు ఇచ్చారు. తన అనుభవాలను పంచుకున్నారు. మరి ఈసారి ఆయన బయటకు వస్తారా లేదా అనేది చూడాలి. ఏది ఏమైనా అవతార్ లాంటి భారీ విజువల్ వండర్ కు మాటల సాయం కూడా తోడైతేనే ఆ కిక్ ఉంటుంది. మరి ఆ మ్యాజిక్ ఈసారి ఎవరు చేశారో తెలియాలంటే కొద్ది రోజులు ఆగాల్సిందే.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM